

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

సోమవారం 20-11-2023 పేజీలు 7

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## ఘనంగా మార్వాడీల పండుగ



**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్ :** మార్వాడీల ఛట్‌పూజ విశాఖ బీచ్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. పాండురంగాపురం బీచ్‌లో నగరానికి చెందిన పలువురు మార్వాడీలు పెద్ద ఎత్తున హాజరై గంగా దేవికి పూజలు నిర్వహించారు. నగరంలోని మార్వాడీలు కుటుంబీకులతో కలసి సాయంత్రం బీచ్‌కు చేరుకున్నారు. సోమవారం తెల్లవారు జాము వరకూ ఈ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు. అందుకోసం మార్వాడీల సంఘం నేతలు ఏర్పాట్లు చేశారు.

# ఉసూరుమన్న క్రికెట్ అభిమానులు

- నగరమంతా వీధుల్లో క్రికెట్ బిగ్ స్క్రీన్లు
- సందడిగా మారిన విశాఖ వీధులు
- మ్యాచ్ ఓడిపోవడంతో కిక్కురుమనని అభిమానులు







**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్ :** వరుస విజయాలతో ప్రపంచ క్రికెట్‌లో జైత్రయాత్ర కొనసాగించిన టీమిండియా ఫైనల్‌లో ఘోరంగా ఓడిపోవడంతో క్రికెట్ ప్రేమికులు షాక్‌లోకి వెళ్లిపోయారు. మ్యాచ్‌కు ముందుగా నగరంలో జాతీయ జెండాలు చేతపట్టి బైకులపై హోరెత్తించే వేగంతో సమైక్యతను చాటి చెప్పారు. మ్యాచ్ ప్రారంభం తర్వాత భారత్ ఒక్కొక్క వికెట్ పడిపోతుంటే కిమ్మనకుండా ఉండిపోయారు. నగరంలో బీచ్ రోడ్డులో ఏసీఏ ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్ వద్దకు పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు ఆదివారం చేరుకున్నారు. వారంతా మ్యాచ్ చూసేందుకు ఎగబడ్డారు. వారితో పాటు నగరంలోని దాదాపు అన్ని వార్డుల్లోనూ స్థానిక నేతల సాయంతో బిగ్ స్క్రీన్లపై క్రికెట్ మ్యాచ్ చూసేందుకు ఎగబడ్డారు. కొన్ని చోట్ల పార్టీ పరంగా స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తే మరి కొన్ని చోట్ల ఎమ్మెల్యే అభ్యర్థుల అనుచరులు ఏర్పాటు చేశారు. అలాగే కార్పోరేటర్‌లు కూడా కొన్ని చోట్ల ఏర్పాటు చేశారు. దీంతో నగరంలో క్రికెట్ ఫీవర్ ఒక్క సారిగా పెరిగిపోయింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా తక్కువ స్కోర్‌కే మూడు వికెట్లు పడిపోవడంతో నగర వాసులు ఒక్క సారిగా ఇండియాపై మరింతగా ఆశలు పెటక్టుకున్నారు. కానీ ఆస్ట్రేలియా క్రికెటర్లు లబూషేన్, హెడ్ ఆఖరి వరకూ నిలబడడంతో భారత్ ఆశలు వదులుకుంది.ఆరు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలిచింది. ఆఖర్లో ట్రావిస్ హెడ్ 137 పరుగులు చేసి సిరాజ్ బౌలింగ్‌లో అవుటైనా లబూషేన్ 58, మ్యాక్స్‌వెల్ నాటౌట్‌గా నిలిచారు.వరల్డ్ కప్ ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌట్ అయింది. 241 పరుగుల మిగతా 2లో



## పెద్దఎత్తున తరలి వచ్చిన క్రికెట్ అభిమానులు

బిగ్ స్క్రీన్ లపై వరల్డ్ కప్ మ్యాచ్ వీక్షణ

ఆంధ్ర క్రికెట్ సంఘాన్ని అభినందించిన డిప్యూటీ స్పీకర్



**విజయనగరంబ్యూరో నవంబరు 19,మేజర్‌న్యూస్:**భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య అహ్మదాబాద్ లో జరుగుతున్న వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు వీలుగా నగరంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ చేసిన ఏర్పాట్లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభినందించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మన జట్టు ఫైనల్ కు చేరిన దృష్ట్యా క్రికెట్ అభిమానులు తుది పోరును బిగ్ స్క్రీన్ పై తిలకించేందుకు ప్రత్యక్షంగా మ్యాచ్ చూసిన అనుభూతి కలిగించడంలో ఈ ఏర్పాట్లు దోహదం చేస్తాయనీ పేర్కొన్నారు. ప్రపంచ కప్ పోరులో వరుసగా పది మ్యాచ్ లలో విజయం సాధించిన భారత జట్టు యీ మ్యాచ్ లో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలోని ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన క్రికెట్ మ్యాచ్ ప్రదర్శనను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల సందర్శించారుఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ తరపున నారాయణమూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.మ్యాచ్ ఆద్యంతం యువత భారత జాతీయ పతాకాలు చేతబూని మన జట్టు విజయాన్ని కాంక్షిస్తూ నినాదాలు చేశారు

## మందు బాబులకు షాక్

మద్యం..మరింత ప్రియం

ధరలను పెంచుతూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు

క్వార్టర్ పై రూ. 10, ఫుల్ బాటిల్ పై రూ. 50 వరకూ పెంపు

కొన్ని రకాల బ్రాండ్ల ధరల్లో తగ్గుదల



**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్ :**ఎన్నికల వేళ మద్యం ధరలు పెంచేసింది. అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయో లేదో కానీ తెల్లారే సరికి అన్ని మద్యం దుకాణాల్లోనూ కొత్త మద్యం ధరలు అమలు చేసేశారు. దీంతో మందు బాబులు గగ్గోలు పెట్టారు. నిన్నటి వరకూ ఒక రేటు ఇప్పుడు మరో రేటా అంటూ ఆందోళన వెలిబుచ్చారు. కొన్ని రకాల బ్రాండ్లపై కాస్త రేట్లు తగ్గించినా ఎక్కువ రకాల బ్రాండ్లపై భారీగానే రేట్లు పెంచినట్టు తెలుస్తోంది. కొన్ని రకాల బ్రాండ్లపై క్వార్టర్‌కు రూ. 10నుంచి ఫుల్ బాటిల్ పై రూ. 50 వరకూ పెంచుతూ అమలు చేస్తున్నారు. గతంలో రూపాయల్లో విధించే అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ను శాతాల్లోకి మారుస్తున్నట్టు ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ తాజా ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ విధానంతో కొన్ని రకాల మద్యం బ్రాండ్ల ధంల్లో హెచ్చుతగ్గులు కనిపించాయి. అయితే ఫారిన్ లిక్కర్‌పై ధరలు మిగతా 2లో

## మద్యం తాగి బైక్ నడిపి పోలీసులకు పట్టుబడితే సిఫార్సులు చేయరాదు!

మంత్రి గుడివాడ అమర్‌నాథ్





**విశాఖపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్ :**మద్యం తాగి బైక్ నడిపుతూ పోలీసులకు పట్టుబడే వారి విషయంలో రాజకీయ నేతలు, అధికారులు ఎలాంటి సిఫార్సులు చేయకూడదని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఆదివారం ఏయూలోని డా.వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో రోడ్డు ప్రమాద బాధితుల కోసం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అన్ని రాజకీయ నాయకులు బాధ్యతగా డ్రంక్ అండ్ డ్రైవ్ నందు పట్టుకున్న వారిని విడిచి పెట్టమన్న సిఫార్సులు చేయరాదన్నారు. నా బాధ్యతగా డ్రంక్ అండ్ డ్రైవ్ నకు వ్యతిరేకంగా ఎలాంటి సిఫార్సులు చేయనని ఈ సందర్భంగా తెలిపారు. ముందుగా రోడ్డు ప్రమాద బాధితులు, రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి కుటంబసభ్యులు ఒక్కక్కరుగా సభాముఖముగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలతో తమ వారు కోల్పోయిన బంధాలు, అర్ధికముగా మానసికముగా ఎదుర్కొన్న సమస్యలను వివరించి, ట్రాఫిక్ లో పాటించవలసిన జాగ్రత్తలను నినాదాల రూపంలో ప్లకార్డులతో తెలియజేసారు. రోడ్డు ప్రమాదాలపై పూర్తి అవగాహన కలిగిన నిపుణులు, పలు ఎన్.జీ.ఓ లు , 108 అధికారులు, ఆర్.టీ.సీ అధికారులు ,వాలంటీర్లు తమ తమ పరిజ్ఞానాన్ని, సలహాలను అందించారు.మరో అతిథిగా హాజరైన మేయర్ జి.హరి వెంకట కుమారి మాట్లాడుతూ సమాజంలో చాలా మంది సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం త్రాగి వాహనం నడుపుతూ అతి వేగంగా వెళ్ళటం వలన ప్రమాదాలకు గురి అవ్వడమే కాకుండా పక్క వారిని కూడా ప్రమాదాలకు గురిచేస్తున్నారన్నారు. కుటుంబ సభ్యులు కూడా ఇంటిలో వాహనాలు నడిపే వారికి జాగ్రత్తలు చెప్పి పంపించాలనీ, అదేవిధంగా ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ రవి శంకర్ మాట్లాడుతూ నేను ఛార్జ్ తీసుకున్న తర్వాత నన్ను కలిసిన వాళ్ళు నేను కలిసిన వాళ్ళు అందరూ రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ నేరాలు కోసం చర్యలు మిగతా 2లో

## 180వ గడపగడపకు మన ప్రభుత్వం



**జలుమూరు,నవంబర్19,మేజర్‌న్యూస్:**జలుమూరు మండలం యలమంచిలి గ్రామ సచివాలయం పరిధి, కొండపోలవలసలి గ్రామంలో 180వ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ ,సీఈసీ సభ్యురాలు మిగతా 2లో

## టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

చంద్రబాబు నిజం తోనే అభివృద్ధికి బీజం

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ లో ఇన్చార్జి విజయ్ చంద్ర ఆశాభావం



**పార్వతీపురం నవంబర్ 19 మేజర్ న్యూస్..** రాష్ట్రం అభివృద్ధి చెందాలనే యువ తకు ఉద్యోగ అవకాశాలు పెరగాలన్న చంద్రబాబు నాయుడు అధికారం లోకి రావా ల్సిన అవసరం ఎంతైనా మిగతా 2లో

## రోడ్ల దుస్థితిపై నిరసన



**శ్రీకాకుళం,నవంబర్19,మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం మందస మండలం లో రెండవ రోజు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ లు సంయుక్తంగా రోడ్ల దుస్థితిపై డిజిటల్ క్యాంపెయిన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలు గాంధ్రుగాం, బంసుగాం ,తంగరపుట్టి,కుసుమాల,కొండలోగామ్ గ్రామాల రోడ్ల దుస్థితి చూడడం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భావన దుర్యోధన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించామని,ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత కనీసం రోడ్లు మరమ్మతులు కూడా చేయలేదు అని,ఐటిడిఎ నిధులు పక్క దారి పట్టిస్తున్నారని అన్నారు.ఈ కొండలోగామ్ పంచాయతీ పరిధిలో కూడా అక్రమ మైనింగ్ లు చేసి పెద్ద వాహనాలు తిరగడం వలన రోడ్లు అన్ని గుంతలు మాయం అవుతున్నాయి అని అన్నారు. కనీస మరమ్మతులు కూడా ఈ వైసీపీ ప్రభుత్వం చేయడం లేదని ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.గత తెలుగుదేశం అధికారం లో ఉన్నప్పుడు మంజూరు చేసిన కొన్ని రోడ్లు మాత్రమే చేయగలిగారు అని మిగతా రోడ్లు అసంపూర్తిగా వదిలేశారు అని తెలిపారు రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధం తో ఈ వైసీపీ ప్రభుత్వం నకు తగిన గుణపాఠం చెప్పాలని సైకిల్ గుర్తు పై ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారులి లిజనసేన నియోజకవర్గ సమన్వయకర్త దుర్గారావు గారు మాట్లాడుతూ వైసిపి నాయకులు చేస్తున్న సామాజిక యాత్రలు హైవే రోడ్ల మీద కాకుండా ఇటువంటి రోడ్లమీద చేయాలని,ఐటిడిఎ ప్రధాన కేంద్రం ఇక్కడ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు రట్టి లింగరాజు, కుప్పాయి గోపాలరావు,ముడుముంచి నవీన్ కుమార్, మజ్జి భాస్కరరావు,అనిల్ కుమార్,తిరుపతి గౌడ, సిర్ల కృష్ణారావు,రాపాక కేశవరావు,హరీష్ కుమార్, శ్రీకాంత్, చిరంజీవులు,సవర శంకర్, సవర ప్రశాంత్, మాలతి మురళి, డొక్కా లక్ష్మీ నారాయణ, గేదెల దుర్యోధన, పినకాన మన్మధరావు,తదితరులు పాల్గొన్నారు.

## హాట్ టాఫిక్‌గా గజపతినగరం నియోజకవర్గం

గజపతినగరం నియోజక వర్గ జనసేన ఇంచార్జిమర్రాపు సురేష్. -పొత్తు లో భాగంగా జనసేనకు గజపతినగరం..? -జనసేన అభ్యర్థి మర్రాపు సురేష్ నా..?-టిడిపిలో వర్గ విభేదాలు మర్రాపు సురేష్ కు లాభిస్తోందా..?-గజపతినగరంలో అధికంగా ఓటర్లు కొప్పుల వెలమవే..





**విజయనగరం బ్యూరో నవంబర్ 19,మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం ప్రస్తుతం హాట్ టాఫిక్ గా నడుస్తోంది.విజయనగరం జిల్లాలో జనసేన,తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగా గజపతినగరం నియోజకవర్గం ను జనసేన పార్టీకి కేటాయించే అవకాశాలు మెండుగా ఉన్నట్లు ఆ పార్టీ నేతల నుంచి వస్తున్న మాట.2014 ఎన్నికల్లో గజపతినగరం నియోజకవర్గం ను పొత్తులో భాగంగా బి.జె.పి.కి ముందుగా కేటాయించి చివరి నిమిషంలో తెలుగుదేశం పార్టీకి కేటాయించారు.ప్రస్తుతం గజపతినగరం నియోజకవర్గం కు నియోజకవర్గ ఇంచార్జి గా మర్రాపు సురేష్ ను జనసేన పార్టీ నియమించింది.2014 నుంచి మర్రాపు సురేష్ జనసేన పార్టీలో చేరారు.అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహిస్తున్నారు.గజపతినగరం నియోజకవర్గంలో గంట్యాడ, బొండపల్లి, గజపతి నగరం, దత్తి రాజేరు, జామి మండలంలోని కొన్ని గ్రామాలు ఉన్నాయి.గంట్యాడ, బొండపల్లి, దత్తిరాజేరు మండలాల్లో అధికంగా కొప్పుల వెలమ సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నారు.అందుచేతనే గజపతినగరం నియోజకవర్గంకు కొప్పుల వెలమ సామాజిక వర్గానికి చెందిన మర్రాపు సురేష్ ను జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ గా నియమించిదనే ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.మర్రాపు సురేష్ పల్లెపల్లె కు జనసేన కార్యక్రమాన్ని ఐదు మండలాల్లో ని ప్రతి ఇంటికి జనసేన పార్టీ సిద్ధాంతాలు కరపత్రాల రూపంలో అందించారు. మొదటి మిగతా 2లో

# ఉసూరుమన్న క్రికెట్ అభిమానులు

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యఛేదనకు దిగిన ఆసీస్ 47 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. తొలుత 7 పరుగులు చేసిన ఓపెనర్ డేవిడ్ వార్నర్ ను మహ్మద్ షమీ ఓ స్వింగ్ డెలివరీ తో అవుట్ చేశాడు. మామూలుగా కొత్తబంతితో బుమ్రా, సిరాజ్ బౌలింగ్ చేస్తారు. కానీ, ఇవాళ పరిస్థితిని దృష్టిలో ఉంచుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ... బుమ్రాతో తొలి ఓవర్ వేయించి, రెండో ఓవర్ లోనే షమీని బౌలింగ్ కు దింపాడు. ఈ ఎత్తుగడ సత్ఫలితాన్ని ఇచ్చింది. షమీ వస్తూనే వార్నర్ వికెట్ తీసి టీమిండియా శిబిరంలో ఆనందం నింపాడు. వన్ డౌన్ లో వచ్చిన మిచెల్ మార్ష్ ధాటిగా ఆడుతుండడంతో కొద్దిగా ఆందోళన నెలకొంది. మార్ష్ 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్ తో 15 పరుగులు చేశాడు. అయితే, బుమ్రా ఆఫ్ సైడ్ విసిరిన బంతిని షాట్ ఆడబోయి వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. దాంతో ఆసీస్ రెండో వికెట్ కోల్పోయింది. అనంతరం స్టీవ్ స్మిత్ (4) ను బుమ్రా ఎల్బీడబ్ల్యూ చేయడంతో ఆసీస్ మూడో వికెట్ చేజార్చుకుంది. స్మిత్ నాటౌట్ అని ఆ తర్వాత రీప్లేలో కనిపించింది. స్మిత్ డీఆర్ఎస్ కు వెళ్లకపోవడంతో ఆసీస్ శిబిరం ఉసూరుమంది. ప్రస్తుతం ఆసీస్ 7 ఓవర్లు ముగిసేసరికి 3వికెట్లకు 47 పరుగులు చేసింది. క్రీజులో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (10 బ్యాటింగ్), లబుషేన్ (0 బ్యాటింగ్) ఉన్నారు.

## హాట్ టాఫిక్‌గా గజపతినగరం నియోజకవర్గం

(మొదటి పేజీ తరువాయి)

నుంచి పార్టీలో ఉన్న తనకు పొత్తులో భాగంగా టిక్కెట్ వచ్చే అవకాశం ఉందన్న బావనలో మర్రాపు సురేష్ ఉన్నారు.గత తొమ్మిది సంవత్సరాలు గా జనసేన పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అధికంగా కొప్పుల వెలమ ఓటర్లు ఉన్న గజపతినగరం లో తెలుగుదేశం, జనసేన పార్టీ పొత్తులో టిక్కెట్ కేటాయిస్తే మర్రాపు ఖాయమని జనసేన పార్టీ నాయకులు అంటున్నారు.గజపతినగరం నియోజకవర్గం బొత్స అప్పల నరసయ్య రెండు సార్లు ఎమ్మెల్యే గా ఉండడం సహజంగా కొంత వ్యతిరేకత ప్రజల్లో వచ్చే అవకాశం ఉంది.గజపతి నగరం నియోజకవర్గం లో ని తెలుగు దేశం పార్టీలో వర్గ విభేదాలు,ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ముగ్గురు పోటీ పడడం జనసేన పార్టీ నేత మర్రాపు సురేష్ కు కలిసే వచ్చే అంశంగా మారనుంది.గజపతినగరం నియోజకవర్గంలో కొప్పుల వెలమ ఓటర్లు అధికంగా ఉండడం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాపు సామాజిక వర్గం కావడంతో రెండు కులాల మద్దతు తో విజయం సాధించే అవకాశాలు మెండుగా ఉంటాయని జనసేన నేతలు అంటున్నారు.అయితే గత 9 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలతో మమేకమై కార్యక్రమాలు నిర్వహిస్తున్న మర్రాపు సురేష్ కు టిక్కెట్ కేటాయిస్తే మంచిదని జనసేన నేతలు అంటున్నారు.తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ పొత్తులో భాగంగా గజపతినగరం నియోజకవర్గం ను కేటాయిస్తారా..?లేక మరొక నియోజకవర్గం ను కేటాయిస్తారా అన్నది చూడాలంటే కొద్దీ రోజులు వెయిట్ చేయాల్సిందే.

## మద్యం తాగి బైక్ నడిపి
## పోలీసులకు పట్టుబడితే సిఫార్సులు చేయరాదు!

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని మాట్లాడటమే జరిగిందన్నారు. రోడ్ ప్రమాదాల వల్ల ఆర్థికంగా కుటుంబానికి, రాష్టానికి కూడా చాలా నష్టం జరుగుతుందన్నారు. ఒక ప్రమాదం జరిగితే కేసు నమోదు చేసిన తర్వాత చాలా ప్రాసెస్ ఉంటుందని వాటికై చాలా మంది పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రమాదం జరిగిన వ్యక్తులు అయితే అవయవాలు కోల్పోయి మానసికంగా,శారీరకంగా చాలా ఇబ్బంది పడతారని, అదిబాధాకరమైన విషయమన్నారు. రోడ్డు మీద ప్రయాణం చేసిన వాళ్ళు కూడా ముందు నుంచి వెనుక నుంచి ఎవరు వచ్చి ప్రమా దానికి గురి చేస్తారో అనే భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ట్రాఫిక్ కట్టడి ఉపయోగపడి రోడ్డు ప్రమాదాలు తగ్గించగలమనిఅందుకు ప్రజలంతా పోలీసులకు సహకరించాల్సిందిగా కోరారు. డీ.సీ.పీ కే. శ్రీనివాసరావు వ్యాఖ్యాతగా మొదలైన ఈ కార్యక్రమంలో చివరగా ట్రాఫిక్ విభాగం నందు ఉత్తమ సేవలందించిన పోలీసు మరియు వాలంటీర్ల కు ప్రశంసా పత్రాలు అందజేసి, ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలలో మృతిచెందిన బాధితులకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు, డి.సి.పి-2 కె ఆనంద్ రెడ్డి ముగింపు వ్యాఖ్యలతో కార్యక్రమం నందు పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు జాతీయ గీతం ఆలపించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్ర మంలో డిసిపి(క్రైమ్స్) జి.నాగన్న, ట్రాఫిక్ ఉన్నతాధికారులు,ఆర్.టి.ఓ అధికారు లు, ట్రాఫిక్ తో సంబంధం కలిగిన పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మందు బాబులకు షాక్

(మొదటి పేజీ తరువాయి)

సవరించలేదని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. పెరుగుతున్న రవాణా, ఇతర ఖర్చుల నేపథ్యంలో ధరలు పెంచాల్సి వచ్చిందని స్పష్టం చేసింది. సరఫరాదారులకు ఇచ్చే ధరను 20 శాతం పెంచుతున్నట్టు తెలిపింది. ఐఎంఎఫ్ఎల్ కనీస ధర రూ. 2,500 లోపు ఉంటే దానిపై 250 శాతం, రూ. 2,500 దాటితే దానిపై 150 శాతం, బీరుపై 225 శాతం, వైన్ పై 200 శాతం, ఫారిన్ లిక్కర్ పై 75 శాతం ఏఆర్ఈటీ ఉంటుందని

## 180వ గడపగడపకు మన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాన పద్మప్రియ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.సంక్షేమ పథకాల బుక్లెట్లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జలుమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలులి అభిమానులు గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని ఆయన విజన్‌తోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృ ద్ధి బాట పడుతుందని రాష్ట్ర ప్రజలంతా టిడిపి నాయకత్వానికి మద్దతు పలికి రాష్ట్ర పురోభివృద్ధికి సహకరించాలని పార్వతీపురం నియోజకవర్గం పిలుపునిచ్చారు.ఆదివారం సాయంత్రం సీతానగరం మండలం పరిధిలోని నిడగల్లు పాపం తదితరు గ్రామాలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి పార్టీ కరపత్రాలను మేనిఫెస్టో వివరాలను వివరించి ప్రజల్లో అవగాహనతో పాటు చైతన్యాన్ని కలిగించే ప్రయత్నం ముమ్మరంగా చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో టిడిపి నాయకత్వానికి హారతులతో స్వాగతం పలికి అర్ఘ్యవానాలతో మద్దతును పలికారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలతో నాయకులు మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ల పాలనలో సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు పేరిట రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ఖజానాను దివాలా తీయించారని ఆరోపించారు. అభివృద్ధి చెందాల్సిన రాష్ట్రాన్ని పదేళ్ల గుంగుబాటుకు కారణమయ్యారని వైఎస్ఆర్సిపి అనాలోచిత విధానాలు నిరంకుశ పద్ధతిలో మూలంగా అన్ని రంగాల్లో రాష్ట్ర వెనుకబడి ఉందని అప్పుల్లో మాత్రం అగ్రస్థానంలో ఉందని ఎద్దేవా చేశారు. కేవలం పార్టీ బడా బాబుల స్వార్థం కోసం రాష్ట్రాన్ని నిలువునా దోచేసారని అన్నారు. వైసిపి పాలనలో ఏ వర్గము ఆనందంగా లేదని నిత్యవసర ధరలు అమాంతం పెరిగి సామాన్య ప్రజలు కడుపునిండా తినే పరిస్థితికి దూరమవుతున్నారని తెలిపారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల లేక అల్లాడిపోతున్నారని వ్యవసాయ అయిందని ఫలితంగా రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలై ఆత్మహత్యల బరిన పడుతున్నారని ఒక్క అవకాశం పేరిట నమ్మకంతో అధికారం అప్పచెపితే ఇష్టారాజ్యంగా వ్యవహరించి రాష్ట్రాన్ని దివాళి కోరిక చేశారని ఇకమీదట అదే పరిస్థితి కొనసాగితే రాష్ట్ర ప్రజలని ఎవరూ పలికి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా సహకరించాలని రాష్ట్రంలో అప్పుడే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చూస్తుందని టిడిపి నేత చంద్రబాబు సంపద సృష్టించడంతోపాటు సంక్షేమ పథకాల అమలకు దీర్ఘకాలిక ఆలోచనలు చేస్తున్నారని అందులో భాగంగానే ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టో ఉందని గుర్తు చేశారు. మేనిఫెస్టోలోని అన్ని అంశాలను వివరంగా ప్రజలకు చెప్పి మద్దతు తెలపాలని కోరడం కనిపించింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని టిడిపి నాయకులు సీనియర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 22న ఆర్.ఐ.టి.ఐ లో జాబ్ మేళా

**అరకులోయ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ నివాసాను బంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఆర్ ఐ టి ఐ) లో ఈ నెల 22వ తేదీ బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర రావు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, నిర్మాణ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ జాబ్ మేళా ప్రముఖ కంపెనీలు డెక్కన్ ఫైన్ కెమికల్, నవత ట్రాన్స్పోర్ట్, పిఎస్ బి ఇండస్ట్రీస్ తదితర 8 ప్రముఖ కంపెనీల నిర్వాహకుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిగ్రీ ఆపై విద్యార్హత గల స్త్రీ, పురుషులు జాబ్ మేళాలో హాజరు కావచ్చని ఆయన తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థిని, అభ్యర్థులు పదివేల రూపాయల నుంచి 25వేల రూపాయల వరకు జీతం అందుకుంటారన్నారు. ఈ మేరకు ఆసక్తిగల యువతీ, యువకులు తమ పేర్లను నమోదు చేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. జాబ్ మేళాలో హాజరయ్యే అభ్యర్థిని, అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను వెంట తెచ్చుకోవాలని స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వరరావు సూచించారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు
### డిసిసి అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్



**విజయనగరం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** భారత దేశ మొదటి మహిళ ప్రధా ని స్వర్గీయ ఇందిరాగాంధీ 106 జయంతి వేడుకలను విజయనగరం లో రెండవ డివిజన్లో నిర్వహించడం జరిగింది. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, స్వీట్స్ పంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్ మాట్లాడుతూ భారత జాతి ముద్దుబిడ్డ, అంతర్జాతీయ వేదికలపై భారతదేశ గొప్పతనాన్ని చాటిన ధీశాలి,అఖండ భారత దేశాన్ని సమర్థవంతంగా పాలించిన వీరవనిత, దేశ తొలి మహిళ ప్రధానిగా ఉక్కు మహిళగా ఇందిరాగాంధీ గారు భారత దేశానికి ఎంతో సేవ చేశారు అని దేశంలో రిజర్వేషన్లు అమలు చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని అన్నారు. నేటి మహిళలకు ఇందిరాగాంధీ గారు ఆదర్శమని తెలిపారు. అలాగే నగర అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ రాజభరణాలు రద్దు చేయడం అలాగే పేదలకు భూ పంపిణీ చేయడం కూడా ఎంతో కృషి చేశారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ శ్రీనివాసరావు బీసీ సెల్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ చంద్రశేఖర్ చిలక రాజు సురేష్ మోహన్ రావు చంద్రశేఖర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం.

## గ్రంథాలయానికి పుస్తక వితరణ



**విజయనగరం టౌన్, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** గ్రంథాలయాల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కె.దయానంద్ అన్నారు. 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లంకాపట్నంలో గల డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గ్రంథాలయానికి వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్ తో కలిసి పుస్తకాలు వితరణగా అందించారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ ఉత్తమమైన సమాజం నిర్మాణానికి గ్రంథాలయాలు దోహదపడతాయని అటువంటి గ్రంథాలయాలను ఏర్పాటు చేసేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. దాతల ద్వారా పుస్తక హుండీకి వచ్చిన పుస్తకాలే గాకుండా గ్రంథాలయాలకు అవసరమైన పుస్తకాలను అందించేందుకు కూడా కృషి చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొడుగు ఈశ్వరరావు, సోము గురునాద్, ఆర్జి శ్రీను, ఆర్జి ప్రభు, ఆర్జి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రహదారులకు మోక్షం ఎప్పుడు జరుగునో!



**మెళియాపుట్టి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** గతుకుల మయమైన రోడ్ల పై రాకపోకలు సాగించేందుకు ఈ రహదారుల్లో పూర్తి స్థాయిలో మోక్షమై ప్రజలకు అందుబాటులో ఎప్పుడు వస్తుందని స్థానిక టీడీపీ-జనసేన పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఆదివారం నాడు మండల కేంద్రంలోని స్థానిక షిర్డీసాయి బాబా ఆలయం ఆవరణలో టీడీపీ-జనసేన పార్టీలు ఉమ్మడిగా మండల సమన్వయ సమావేశం నిర్వహించి, క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. అనంతరం పాతపట్నం నియోకవర్గంలో రహదారుల పరిస్థితి పై డిజిటల్ క్యాంపైనింగ్ లో భాగంగా మండలంలోని మర్రిపాడు-పాతపట్నం రహదారి పై వారు బైటాయించి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ పార్టీల మండల నాయకులు దుక్క బాలరాజు, భాస్కర్ గౌడ్ లు మాట్లాడుతూ మండలంలో రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉన్నాయని ఇది కేవలం మండల దుస్థితి మాత్రమే కాదని, నియోజకవర్గంలో ఎక్కడ చూసినా రోడ్లంతా గుంతలమయంగానే ఉన్నాయని తద్వారా రోడ్ల పై సామాన్యులు ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతూ భయపడుతున్నారన్నరు. రెండేళ్ల క్రితం నాటికే రోడ్ల మరమ్మతులు చేపడతామని పలికిన వైసీపీ 2023 నవంబర్ గడిచినా ఎక్కడ గోతులు అక్కడే అన్న చందంగా మిగిలిందన్నారు. రోడ్లపైన నడిచే సామాన్యుల యొక్క బాధలు పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. రానున్న రోజులలో ప్రజామన్ననాలతో జనసేన-టిడిపిపార్టీ ఉమ్మడిగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ గౌడ్, జనసేనపార్టీ నాయకులు దుక్క బాలరాజు, చింతల ప్రశాంత్, చంటి, కిరణ్, రామూర్తి, రాకేష్, శ్రీను, టీడీపీ యువత అధ్యక్షుడు బస్వ పరమేష్, ప్రధాన కార్యదర్శి వసంత్, పెద్ద పద్మాపురం సర్పంచ్ ప్రతినిధి మాలతి శ్రీధర్, చక్రవర్తి, తెలుగుదేశం, జనసేన పార్టీ అభిమానులు, యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు పై దాడి చేసిన నలుగురు అరెస్ట్
### - డిఎస్పి సుబ్బరాజు



**రావికమతం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో మర్రి వలస గ్రామానికి చెందిన యువకుడు పై దాడి చేసిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని అనకాపల్లి డిస్పి సుబ్బరాజు తెలిపారు ఆదివారం రాత్రి కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈ విషయం ఆయన వెల్లడించారు. మర్రివలస గ్రామానికి చెందిన దళిత కులానికి చెందిన యువకుడు వారా కన్నయ్య అలియాస్ నాయుడు పై ఈ నెల 16 న దాడి జరిగిన విషయం తెలిసిందే అన్నారు దీనికి సంబంధించి కేసు దర్యాప్తులో భాగంగా ఇదే గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి వంశీకృష్ణ, బాధితుడు వారా కన్నయ్య మధ్య సెల్ ఫోన్ చోరీ పంపకాల లో వివాదం తలెత్తిందన్నారు . ఈ తగాదా లో వంశీ కృష్ణ అప్పటికే కత్తి ని సిద్ధం గా ఉంచడంతో పాటు మరో ముగ్గురు ఎలిసెట్టి రాముడు, ఎలిసెట్టి వరాల బాబు, ఊసి మహేష్ లను కూడా సిద్ధం చేసాడని వీ రంతా కలసి కన్నయ్య పై భౌతిక దాడి కి పాల్పడగా వంశీ కృష్ణ కత్తి తో విచక్షణారహితంగా గాయపరిచారని తమ దర్యాప్తులో వెల్లడి అయిందన్నారు. ఈ దాడిలో కన్నయ్య కు తలపై,చేతులపై తీవ్ర గాయాలు కాగా నిందితులు అక్కడి నుంచి పరారయ్యారన్నారు.. సమాచారం అందుకున్న కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు సంఘటనా స్థలం చేరుకొని బాధితుని చికిత్సకై ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే నన్నారు దాడికి గురైన .కన్నయ్య సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ఈ దాడిలో భాగస్వాములైన తమిరెడ్డి వంశీ కృష్ణ, ఎలిశెట్టి రాముడు, వరహాల బాబు పై హత్య యత్న నేరం తో పాటు ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయగా ఊసి మహేష్ పై హత్య యత్నం నేరం కేసు నమోదు చేశామని చెప్పారు.బాధితుని కుటుంబానికి రక్షణ కల్పించడం తో పాటు గ్రామంలో ఎటువంటి ఉద్రిక్తతలు చోటు చేసు కుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామని డిస్పీ తెలిపారు. ఈ సమావేశంలో కొత్తకోటసిఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్, ఎస్సై లక్ష్మణ రావులు పాల్గొన్నారు.

# 3వ రోజు కొనసాగిన నిరాహార దీక్ష
## క్షీణిస్తున్న ఆరోగ్యం, స్పందన లేని అధికారులు
## - సమస్యల పరిష్కారం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధమన్న దీక్షా బృందం



**విజయనగరం టౌన్, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా విద్యారంగ సమస్యలపై విజయనగరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలు ఆదివారం తోమూడవరోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిరాహార దీక్షకు మద్దతుగా యు. టి.ఎఫ్ రాష్ట్ర నాయకులు కె. విజయ గౌరీ యు.టి.ఎఫ్ మహిళా విభాగం నాయకులతో కలిసి శిబిరం వద్దకు విచ్చేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రభుత్వ విధానాలు విద్యా రంగాన్ని నాశనం చేసే విధంగా ఉన్నాయని, వాటిపై విద్యార్థులు ,ఉపాధ్యాయులు కలిసి పోరాడాల్సిన పరిస్తితి వచ్చిందని విమర్శించారు. ఇప్పటికే ఎన్. ఈ. పి. పేరుతో స్కూల్స్ ను మూసేశారని, అదే సందర్భంలో 2021 లో పూర్తవ్వలిసిన సెంట్రల్ యూనిర్సిటీ నిర్మాణం ఇప్పటి వరకు కనీసం మొదలు పెట్టకపోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. దీక్షకు మద్దతు తెలిపిన శ్రామిక మహిళా సంఘం నాయకురాలు బి. సుధారాణి గారు మాట్లాడుతూ హాస్టల్స్ లో ఉండే అమ్మాయిలకు శానిటరీ నాప్కిన్స్ కూడా ఇవ్వలేని ప్రభుత్వం ఉండడం మన దౌర్భాగ్యం అని విమర్శించారు. హాస్టల్స్ లో కాలిగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తే మహిళలకు ఉపాధి, అదే సందర్భంలో విద్యార్థులకు సౌకర్యాలు కలుగుతాయని తెలిపారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చ్ వెంకటేష్ ,పి. రామ్మోహన్ లు మాట్లాడుతూ 3 రోజులుగా నిరాహార దీక్ష జరుగుతున్నా అధికారుల నుంచి కనీసం స్పందన లేకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. విద్యార్థులవి ఏమి గొంతెమ్మ కోర్కెలు కాదు అని అవి వారి జీవన్మరణ సమస్యలు అని తెలిపారు. అమ్మాయిలకి శానిటరీ నాప్కిన్స్ , హాస్టల్స్ లో కనీస త్రాగు నీరు, మరుగుదొడ్ల సదుపాయం, హాస్టల్స్ కి సొంత బిల్డింగ్స్ ఏర్పాటు, జూనియర్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ పోస్టులు భర్తీ వంటి డిమాండ్లను తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. ఒక వైపు దీక్షా బృందం ఆరోగ్యం పూట పూట కు క్షీణిస్తుంది అని అయినా సరే సమస్యల పరిష్కారం కై స్పష్టమైన హామీ వచ్చే0త వరకు ప్రాణాలు అడ్డు పెట్టైన దీక్ష ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆందోళన తీవ్రతరం అవుతుందని దానికి జిల్లా విద్యా శాఖ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# డిసెంబర్ 7 నుంచి బీసీ ల రాజ్యాధికార పోరాట రథయాత్ర
### రథయాత్ర పోస్టర్స్ దాడి రత్నాకర్ చే అవిష్కరణ



**అనకపల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్‌శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీ నుంచి శ్రీకాకుళం నుంచి ప్రారంభమయ్యే "బీసీ ల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాట రథయాత్ర" ను జయప్రదం చేయాలని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ కోరారు. ఈ మేరకు రథయాత్ర వాల్ పోస్టర్ ను ఆదివారం డీవీఆర్ కార్యాలయంలో రత్నాకర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేయాలని. బీసీలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలని కోరుతు పెద్ద ఎత్తున రథయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే అన్ని రాజకీయ పార్టీల వారు ఎన్నికల్లో బీసీలు మాకు కావాలి వారే మాకు వెన్నుముఖ అని చెప్పి మాట్లాడి ఎన్నికల తరువాత బీసీలు కనిపించడంలేదన్నారు. బీసీలనే వారు రాష్ట్రంలోనే కాక దేశంలో అత్యధిక జనాబా కలినవారని, స్వతహాగా నాయకత్వ లక్షణాలు కలిగినవారని అటువంటి వారికి సముచితస్థానం కల్పించాలని, జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ, కౌన్సిల్, పార్లమెంట్, రాజ్యసభలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని, రాజ్యాధికారం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులను బీసీ సంఘ నాయకులు కలుస్తున్నారన్నారు. కావున రాష్ట్రంలో బీసీ కులాలన్ని ఐక్యతతో రథయాత్రను దిగ్విజయం చేయాలని, అలాగే అనకాపల్లి విచ్చేసిన సమయంలో కూడా జిల్లాలోని బీసీలంతా స్వచ్ఛందంగా పాల్గొని ద్విగ్విజయం చేయాలని రత్నాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమం సంఘం రాష్ట అధ్యక్షులు లాకా వెంకటళరావు యాదవ్, జాతీయ కన్వీనర్ వై.నాగేశ్వరరావు, కొణతాల అప్పలరాజు, భర్నికాన బాబూరావు, భర్నికాన నర్సింహమూర్తి, బంధం వెంకటరమణ, నాగంశెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల ప్రవీణ్ కుమార్, వియ్యపు సింహాచలం, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల దుస్థితి చూసి సిగ్గుపడాలి



**చీపురుపల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రహదారుల దుస్థితి చూసి ఈ ప్రభుత్వ పెద్దలు సిగ్గుపడాలని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అధ్వాన రహదారులపై టీడీపీ - జనసేన ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం ఆది వారం కూడా కొనసాగింది. చీపురుపల్లి -బిల్లలవలస మార్గంలోని వెదుళ్లవలస గ్రామం వద్ద నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేశారు. ఈ మార్గంలో ప్రయాణం నరకంగా మారిందని స్థానికులు నాగార్జున కు వివరించారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని, తరచూ రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం కిమిడి నాగార్జున మాట్లాడుతూ.. అధ్వాన రహదారుల వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టిన ట్లయినా లేదన్నారు. ప్రతినెలా వేల కోట్ల రూపాయలను అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని నడిపిస్తున్న జగన్ ప్రభుత్వం.. అందులో మౌలిక సదుపాయాలకు కనీసం కేటా యింపులు చేయకపోవడం దారుణమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఇలాంటి మార్గాల్లో ఎలా ప్రయాణించగలరని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విషినిగిరి శ్రీను, పైల బలరాం,రౌతు కాము నాయుడు, వెన్నె సన్యాసి నాయుడు, సారేపాక సురేష్, దన్నాన రామ చంద్రు డు, పెద్ది వెంకటేష్, రౌతు కృష్ణ వేణి,తుమ్మగంటి సూరినాయుడు, మన్నేపూరి సూర్యనారాయణ, యడ్ల సంతోష్, రౌతు నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి ఈ రోడ్లు చూడు స్వామి



**విజయనగరం టౌన్, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** వైకాపా ప్రజాప్రతిని ధులకు రోడ్ల దుస్థితి కనిపించకపో వడం సిగ్గుచేటని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి ఎలా ఉందో ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని నిలదీశారు. 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ..?' పేరిట తలపెట్టిన కార్యక్రమంలో రెం డు రోజు ఎస్.బి.టి. మార్కెట్ జంక్షన్, కంటోన్మెంట్ పోస్టాఫీ స్ జంక్షన్, అయ్యన్నపేట జంక్షన్ రోడ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ విజయనగరం నియోజకవర్గంలో చాలా రోడ్లు అధ్వాన్నం గా ఉన్నాయన ఆవేదన వ్యక్తం చేశారు వైసీపీ ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. గుంతల రోడ్లపై ప్రయాణించలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో జనసేన- తెలుగుదేశం కూటమి గెలిచి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రోడ్లు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత మురళీ శంకర్రావు, జనసేన నేతలు కాటం అశ్విని,పితాల లక్ష్మీ, దుప్పాడ జ్యోతి, టి.రామకృష్ణ, ఏంటి రాజేష్, ఎల్ .రవితేజ, అభిలాష్, అడబాల వేంకటేష్, ఎమ్ .పవన్ కుమార్, పృథ్వీ భార్గవ్, కె.సాయి, కంది సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ టిడిపి పార్టీ ఆధ్వర్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది?



**డెంకాడ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** జనసేన తెలుగుదేశం పార్టీలో అధిష్టానం ఆదేశాలు మేరకు ఉమ్మడిగా డెంకాడ మండలంలోని అక్కివరం జొన్నాడ గ్రామాల మధ్య ఉన్న రోడ్లపై ర్యాలీగా వెళ్లి నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ లోకం మాధవి ,తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కర్రోతి బంగార్రాజు సంయుక్త సారధ్యంలో గుంతలు ఆంధ్ర ప్రదేశ్ దారేది కార్యక్రమంలో నిరసనలు చేపట్టారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో అధ్వాన స్థితిలో ఉన్న రోడ్లపై ప్రయాణం నరకంగా ఉందని వైసిపి ప్రజా ప్రతినిధులకు తెలిసేలాగా గుంతలు ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో సుమారు మూడు కిలోమీటర్ల పాటు నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సువ్వాడ రవికుమార్, కర్రోతు సత్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు కృష్ణ వేణి కార్యకర్తలు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశం జనసేన ఆధ్వర్యంలో నిరసన



**గంట్యాడ, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గ సమన్వయకర్త మర్రాపు సురేష్, టిడిపి ఇంఛార్జి (మాజీ ఎమ్మెల్యే) డా.కే.ఏ నాయుడు ఆధ్వర్యంలో గజపతినగరం నియోజకవర్గం, గంట్యాడ మండలం, కొట్టారుబిల్లి జంక్షన్, బుడతనాపల్లి రోడ్డు రహదారి దుస్థితి పై ఇరుపార్టీల నాయకులు ఆదివారంనిరసన వ్యక్తం చేశారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో ఉన్న రహదారులు మరమ్మత్తులకు నోచుకోలేదు. రహదారులు అన్నీ గుంతలమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. కొన్ని గ్రామాల్లో వేసిన రోడ్లు కూడా నాణ్యతలోపం కనిపిస్తుంది. సంవత్సర కాలం గడవక ముందే పోతున్న పరిస్థితి కనిపిస్తుంది.ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇప్పుడు హడావుడిగా రోడ్ల మరమ్మత్తులకు నిధులు కేటాయించామని చెప్పడం, కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపన చేసినట్టు ఓట్ల కోసం ప్రజల్ని మభ్యపెట్టడం తప్ప మరోటి కాదు అని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మర్రాపు సురేష్ దుయ్యబట్టారు.టిడిపి ఇంఛార్జి డా.కే ఏ నాయుడు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వైసిపిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని, ప్రజలు చైతన్యవంతంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్యాక్ మెంబర్ పడాల అరుణ జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన,వీరమహిల దుర్గ నియోజక వర్గ సీనియర్ నాయకులు కలిగి అప్పారావు (పండు) శ్రీను కడమల ,హేమ సుందర్, మజ్జి కోటి,బురీల రాము, పైల మహేష్,బాలు యాదవ్, చంటి, ఎర్ని నాయడు, బద్రి, జానీ, గోవింద్, ఆదినారాయణ, నాయడు, ప్రశాంత్, నాగరాజు, గౌరీ నాయడు, జనసేన-టిడిపి మండల అధ్యక్షులు భాస్కర్ నాయడు, అప్పలరాజు, బండారు బాలాజీ, జగన్, నాయకులు, నియోజకవర్గం శ్రేణులు పాల్గొన్నారు.

17వ సూర్య
అనకాపల్లి-అల్లూరి

# దేశ చరిత్రలోనే సంక్షేమ పథకాలు అమలు

**- డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు**
**- మామిడిపల్లిలో పండగలా అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు**
**- మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ**



**దేవరాపల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్ :** దేశ చరిత్రలో ఏరాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను ప్రారంభించి, నూతనంగా ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు. జడ్పిటిసి కర్రి సత్యం, వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ కర్రి సూరినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ హాయంలో నూతన విధానాన్ని తీసుకొచ్చి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పకుండా మేనిఫెస్టో లో ఉన్న హామీల కంటే అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేశారన్నారు. ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో కూడా ఆయన్ని సీఎంగా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. ఎంపీ బీశెట్టి సత్యవతి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాడుగుల నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించారన్నారు. ముందుగా గ్రామంలోకి అడుగుపెట్టిన డిప్యూటీ సీఎం బూడితోపాటు ఎంపీ సత్యవతికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని నూకాలమ్మ, మరిడిమాంబ ఆలయాల్లో ఇరువురు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. తరవాత గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా, హెల్త్ క్లినిక్, గ్రంథాలయం, వాటర్ ట్యాంక్, నాడు నేడులో పనులు పూర్తి చేసుకున్న పాఠశాలను ప్రారంభించారు. వీటితోపాటు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గౌతమ బుద్ధుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను మంత్రి బూడి,ఎంపీ సత్యవతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామమంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ కొండా రమాదేవి, నియోజకవర్గ పరిశీలకులు ఉరికిటి అప్పారావు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ,వైసిపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు,ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బుల్లిలక్ష్మి, గంగాభవాని, స్థానిక ఎంపీటీసీ పంచాడ సింహాచలం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, నియోజకవర్గం వ్యాప్తంగా వైసిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఊరంతా పండుగగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

**సుమారు ?1.25 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభించిన ప్రజాప్రతినిధులు -గౌతమ బుద్ధుడు, అంబేత్కర్, వైఎస్సార్ విగ్రహాల ఆవిష్కరణ**



**దేవరాపల్లి, నవంబర్ 19 మేజర్‌న్యూస్ :** మండలంలోని మామిడిపల్లి గ్రామం కొండంత అభివృద్ధితో మురిసిపోయింది. ఊరంతా పండగ చేసుకుంది. సకల సౌకర్యాలు గ్రామ నడిబొడ్డున ఏర్పడడంతో పచ్చని మామిడి తోరణంలా నిగనిగలాడింది. అభివృద్ధి భవనాలు, మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కోలాహలంగా కోలాట నృత్యాల నడుమ అట్టహాసంగా సాగింది. మండల జెడ్పిటిసి కర్రీ సత్యం స్వగ్రామంలో మామిడిపల్లిలో అభివృధి భవనాల ప్రారంభోత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు, ఎంపీ సత్యవతి, జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్, మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు అప్పారావు, జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు భాస్కరరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ మంత్రి ముత్యాలనాయుడుకి గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. తొలుత మర్లమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇంటింటింటికి కుళాయి నిర్మాణంలో భాగంగా ?60 లక్షల రూపాయలతో నిర్మితమైన మంచి నీటి ట్యాంక్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా వారికీ మెరుగైన వైద్య సదుపాయాలు గ్రామస్థాయిలోనే అందించేందుకు ?20.80 లక్షల రూపాయలతో నిర్మితమైన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను ఎంపీ సత్యవతి ప్రారంభించారు. ప్రజలకు సుపరిపాలన సౌలభ్యం మరింత చేరువ చేయడంలో భాగంగా ?43.60 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గ్రామానికి అందించిన అభివృధి,సంక్షేమ పథకాల ద్వారా ?12.83 కోట్ల రూపాయలు అందించామని ప్రజలకు విపులంగా అర్థమయ్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు గ్రామీణ యువతకు అనువైన పౌర గ్రంధాలయ శాఖ భవనాన్ని జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ కొండా రమాదేవి ప్రారంభించారు.

**మహనీయుల విగ్రహావిష్కరణ**

సచివాలయం ఆవరణలో గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని , పౌర గ్రంధాలయ శాఖ భవనం ఆవరణలో చదువు ప్రాముఖ్యత చాటిన రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేత్కర్ విగ్రహాన్ని , గ్రామం నడిబొడ్డులో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రాజేశ్వరి భాస్కరరావు, వైసిపి పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, యువవిభాగం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ కర్రీ సూరినాయుడు. మాడుగుల నియోజకవర్గం నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లల నేత్ర సంరక్షణ ఎంతగానో అవసరం

**- ఎల్. వి ప్రసాద్ ఆసుపత్రి వైద్య నిపుణులు**
**- నడక కార్యక్రమం విజయవంతం**




**ఆరిలోవ, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** హనుమంతు వాక , ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్యశాల లో ఈనెల 13 నుంచి 19 వరకు బాలల నేత్ర సంరక్షణా వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ -2 విజేత సౌజన్య భగవతుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల కళ్ళ గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవటం చాల అవసరమని నేత్ర సంరక్షణ గురించి వివరించి బాలలకు బహుమతులను అందజేశారు. ఆదివారం ఉదయం 6 గంటలకు బీచ్ రోడ్ లోని కాళీమాత గుడి వద్ద నుండి బాలల నేత్ర సంరక్షణ పైన అవగాహన కల్పించు ఒక నడక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. డాక్టర్. వీరేంద్ర సచ్ దేవా సదస్సు విజయవంతంగా నిర్వహించిన ఎల్వి ప్రసాద్ జిఎంఆర్ ప్రాంగణం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. స్నేహాల్ గణత్ర. డి. రామ్ కుమార్, శోభారాణి పల్లి, ప్రెసిడెంట్, ఇన్నర్ వీల్ క్లబ్, వాల్తేరు పాల్గొన్నారు.

## పెళ్లి పీటలపైనే జనసేన తీర్థం

**వధూవరులను ఆశీర్వదించిన పంచకర్ల రమేష్‌బాబు**

విశాఖపట్నం, నవంబర్ 19 మేజర్‌న్యూస్ :వేపగుంట ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కె. చైతన్య సమీరల వివాహం వేడుక జనసేన నినాదాలతో మార్మోగింది. శనివారం సింహాచలంలో ఓ కళ్యాణ మండపంలో ఈ వివాహ తంతు బంధుమిత్రులు, కుటుంబీకులు, పార్టీ అభిమానుల మధ్య వైభవంగా జరిగింది. ఈ వివాహానికి పెద్ద ఎత్తున జనసేన సైనికులు హాజరయ్యారు. పెళ్లయిన వెంటనే జనసేన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగడంతో ఇది పెళ్లా...జనసేన పార్టీ కార్యక్రమమా అని అంతా ఆసక్తిగా తిలకించారు. అయితే జనసేన జిల్లా ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మరి కొందరు నాయకులతో కలసి వచ్చి వివాహ వేదిక మీదే వధూవరులకు జనసేన పార్టీ కండువా వేసి పార్టీ తీర్థం అందించారు. దీంతో పెళ్లి మండపంలో జనసేన నినాదాలతో మార్మోగిపోయింది.

## సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయండి



**అచ్యుతాపురం, నవంబర్ 19, మేజర్ న్యూస్:**బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సామాజిక వర్గాల వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలు వివరిస్తూ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యు తాపురం 20.11.2023న సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు చేరును. స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే కన్నబాబు రాజు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3:00 గంటలు కు అచ్చుతాపురం జంక్షన్ లో జరుగు భారీ బహిరంగ సభకు వైఎస్ఆర్ సీపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు అనకాపల్లి ఇంచార్జ్ మంత్రివర్యులు పీడిక రాజన్న దొర ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమాత్యులు బొత్స సత్యనారాయణ రెవెన్యూ శాఖమాత్యులు ధర్మాన ప్రసాద్ భారీ పరిశ్రమలో మరి ఐటీ శాఖమాత్యులు గుడివాడ అమర్నాథ్ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్య వతి, జిల్లా వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు అని మండల నాయకులు దేశంశెట్టి శంకర్రావు కార్యకర్తలుకు పిలుపు ఇచ్చారు

## డిసెంబర్ 7 నుంచి బీసీల రాజ్యాధికార పోరాట రథయాత్ర

**రథయాత్ర పోస్టర్స్ దాడి రత్నాకర్‌చే అవిష్కరణ**



**అనకాపల్లి, నవంబర్ 19, మేజర్ న్యూస్:**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్‌శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీ నుంచి శ్రీకాకుళం నుంచి ప్రారంభమయ్యే "బీసీ ల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాట రథయాత్ర" ను జయప్రదం చేయాలని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ కోరారు. ఈ మేరకు రథయాత్ర వాల్ పోస్టర్ ను ఆదివారం డీవీఆర్ కార్యాలయంలో రత్నాకర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేయాలని. బీసీలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలని కోరుతు పెద్ద ఎత్తున రథయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే అన్ని రాజకీయ పార్టీల వారు ఎన్నికల్లో బీసీలు మాకు కావాలి వారే మాకు వెన్నుముఖ అని చెప్పి మాట్లాడి ఎన్నికల తరువాత బీసీలు కనిపించడంలేదన్నారు. బీసీలనే వారు రాష్ట్రంలోనే కాక దేశంలో అత్యధిక జనాబా కలినవారని, స్వతహాగా నాయకత్వ లక్షణాలు కలిగినవారని అటువంటి వారికి సముచితస్థానం కల్పించాలని, జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ, కౌన్సిల్, పార్లమెంట్, రాజ్యసభలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని, రాజ్యాధికారం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులను బీసీ సంఘ నాయకులు కలుస్తున్నారన్నారు. కావున రాష్ట్రంలో బీసీ కులాలన్ని ఐక్యతతో రథయాత్రను దిగ్విజయం చేయాలని, అలాగే అనకాపల్లి విచ్చేసిన సమయంలో కూడా జిల్లాలోని బీసీలంతా స్వచ్చందంగా పాల్గొని ద్విగ్విజయం చేయాలని రత్నాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమం సంఘం రాష్ర అధ్యక్షులు లాకా వెంకటళరావు యాదవ్, జాతీయ కన్వీనర్ వై.నాగేశ్వరరావు, కొణతాల అప్పలరాజు, భర్నికాన బాబూరావు, భర్నికాన నర్సింహమూర్తి, బంధం వెంకటరమణ, నాగంశెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల ప్రవీణ్ కుమార్, వియ్యపు సింహాచలం, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నా

## గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపండి



**సిబ్బందిని ఆదేశించిన డీఐజీ హరికృష్ణ**
**కొయ్యూరు పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన విశాఖ రేంజ్ డీఐజీ**

కొయ్యూరు, నవంబర్ 19, మేజర్‌న్యూస్ : గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని విశాఖ రేంజ్ డీఐజీ ఎస్ హరికృష్ణ సూచించారు. కొయ్యూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఐజి హరికృష్ణ రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సలహా సూచనలు చేశారు. గంజాయి అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా నివారణచర్యల్లో భాగంగా వాహన తనిఖీలను ముమ్మరం చేయాలని గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలపడంతో పాటు ఆయా ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని మారుమూల బూదరాళ్ల యు.చీడిపాలెం మఠం భీమవరం పంచాయతీలలో గల గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్న డిజిపి కమ్యూనిటీ పోలీసింగ్ ఫ్రెండ్లీ పోలీసింగ్ లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి పోలీస్ శాఖ చేపడుతున్న ప్రత్యేక చర్యలపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా సాంప్రదాయ పంటలకు గిరి రైతాంగానికి ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏఎస్పీ శివ ప్రతాప్ కిషోర్ కొయ్యూరు సీఐ స్వామి నాయుడు కొయ్యూరు మంప ఎస్సైలు రాజారావు లోకేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల్లో తెదేపా భవిష్యత్తు గ్యారెంటీ



కొయ్యూరు నవంబర్ 19 మేజర్ న్యూస్ : మండలంలోని బూదరాళ్ల పంచాయతీ మారుమూల గ్రామాలైన కునుకూరు పోకలపాలెం గరిమండ గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇన్చార్జ్ దొరబాబు యూనిట్ ఇంచార్జ్ చంద్రరావుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గరిమండ గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత మహిళలు పాల్గొన్నారు.

## ఉత్కంఠభరితంగా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షణ

**బాలారంలో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు**



కొయ్యూరు, నవంబర్ 19, మేజర్‌న్యూస్: ఆదివారం జరిగిన వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ మండల వ్యాప్తంగా ప్రజలు ఉత్కంఠ భరితంగా వీక్షించారు. ఆస్ట్రేలియా ఇండియా జట్ల మధ్య జరిగిన వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ను వీక్షించేందుకు ప్రజలంతా టీవీలు సెల్ ఫోన్లు భారీ స్క్రీన్ లకు అతుక్కుపోయారు. మండల కేంద్రంలోనే కాకుండా మారుమూల ప్రాంతాల్లో సైతం సెల్ టవర్ లో అందుబాటులోకి రావడంతో ప్రజలు వరల్డ్ కప్ ను వీక్షించేందుకు టీవీలతో పాటు సెల్ఫోన్ లకు అతుక్కుపోయారు. మండలంలోని బాలారం గ్రామంలో స్థానిక సర్పంచ్ అప్పన అప్పలనరస ఏఎస్ఆర్ చిల్డ్రన్ పార్క్ లో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వరల్డ్ కప్ మ్యాచ్ వీక్షించేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా తెదేపా యువ నేత అప్పన ఆనంద్, గాదిరాజు లక్ష్మీరాజ్ ల ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం వాలీబాల్ పోటీలు నిర్వహించడంతోపాటు రాత్రి వరల్డ్ కప్ మ్యాచ్ వీక్షించడానికి వచ్చిన వీక్షకులు క్రికెట్ అభిమానులందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. మొత్తం మీద వరల్డ్ కప్ ఫీవర్ మండల వ్యాప్తంగా వ్యాపించడంతో యువత చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ మ్యాచ్ ను ఉత్కంఠ భరితంగా వీక్షించారు



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి.



**పాయకరావుపేట, నవంబర్ 19 మేజర్‌న్యూస్:**ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పని చేసిన స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ అన్నారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మంగవరం జంక్షన్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. పేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మోర్త సింహాచలం,పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు,గారా సూర్యరావు,బర్రె జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు సన్మానం



**పాయకరావుపేట, నవంబర్ 19 మేజర్‌న్యూస్:** వివిధ వృత్తుల్లో విశేష సేవలు కనబరిచిన మహిళలను స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా సన్మానించారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు శాలువా కప్పి మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మోర్త సింహాచలం, పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు,గారా సూర్యరావు,బర్రె జగన్నాథం,గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**అచ్యుతాపురం, నవంబర్ 19 మేజర్ న్యూస్:**మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు అచ్చుతాపురంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగాఎలమంచిలి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ మెంబర్ కుంద్ర పు అప్పారావు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ బ్యాంకులు జాతీయం చేసి రాజభరణాలు రద్దుచేసి ఎస్సీ ఎస్టీ బీసీలు ఉన్నతికి పాటు పడ్డారని అన్నారు ఈరోజు మనం గర్వంగా చెప్తున్నా విశాఖ స్టీల్ ప్లాంట్ శ్రీమతి ఇందిరాగాంధీ ఫౌండేషన్ వేసి నిర్మాణం ప్రారంభించారని అన్నారు అనంతరం కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పళ్ళు బ్రెడ్డు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కోఆర్డినేషన్ మెంబర్లు తనకాల అనంతరావు ఎన్ వి ఆర్ రాహుల్ చో డిపల్లి సుభద్ర పరదేశి నాయుడు ఎల్లపు రాము తదితరులు పాల్గొన్నారు

## పిల్లలకు,మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహణ



**పాయకరావుపేట, నవంబర్ 19 మేజర్‌న్యూస్:**పాయకరావుపేట శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంధాలయా వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి వామల శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం పిల్లలకు మరియు మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రంథాలయంలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాయకరావుపేట వైస్ ఎంపీపీ దనిశెట్టి మాధవి,ఎంపీటీసీ గుల్ల దివ్య,మహిళా పోలీస్ తోట చరిష్మా,ఉపాధ్యాయురాలు ఎం.శ్యామల,డ్వాక్రా బి.ఓ దేవరపు మల్లేశ్వరి ని శాలువాల తో సత్కరించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో ధనిశెట్టి బుజ్జి, గ్రంధాలయ కమిటీ సభ్యులు తిన్నావ వెంకటేశ్వర్లు,ఆర్.వి రత్నం,ఏ.సీతారామయ్య, వై.అచ్చుతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉడతా వారి వనభోజనాలు



**వి మాడుగుల, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో కార్తీకమాస వన భోజనాలు ప్రారంభ మయ్యాయి. ప్రతి ఏడాది కార్తీక మాసంలో ఏదో ఒక ప్రాంతంలో వన భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా ఆదివారం నాడు లింగాల తిరుగుడు ప్రాంతంలో ఉడతా వారు వన భోజనాలను నిర్వహించారు. ఈ ఏడాది నిర్వహించిన వనభోజనాలలో ఉడతా వారి 11 కుటుంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులు ఎక్కడో దూరాన ఉన్న వారి ఆడపిల్లల కుటుంబాల వారు వన భోజనాలలో పాల్గొన్నారు .కుటుంబ సభ్యులంతా ఒకచోటకు చేరుకోని ఆట పాటలతో ఆనందంతో గడిపారు. ఈ సందర్భంగా లింగాల తిరుగుడు లో కొలువైన శ్రీ భీమ లింగేశ్వర స్వామి వారిని అందరూ దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం వనభోజనాలు నిర్వహించి తిరిగి ఎవరు ఇండ్లకు వారు చేరుకున్నారు.

## శాఖ గ్రంధాలయంలో ముగ్గుల పోటీలు
### గ్రంథాలయ అధికారి ఆర్ అనురాధ

**మెలియాపుట్టి, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా 6వ రోజు శాఖ గ్రంథాలయం మెలియాపుట్టి నందు గ్రంథాలయ అధికారి ఆర్. అనురాధ ఆధర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పంచాయితీ విస్తరణ అధికారి టి తారకేశ్వరి హాజరయ్యి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనదేశానికి మొట్టమొదటి మహిళ ప్రధాని ఈమె. అంతే కాదు ఏకైక మహిళ ప్రధాని కూడా ఈమె. ఈమె తరువాత ఇప్పటి వరకు మరో ఏ మహిళ ప్రధానిగా చెయ్యలేదు. అని కొనియాడారు. అనంతరం శాఖ గ్రంధాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్వేత ఉపాధ్యాయులు భాను, నీలిమ, జయంతి, మహిళా పోలీస్ భారతి, పాఠకులు శంకర్, ధనంజయ, ప్రియాంక, మణికంఠ, సహాయకురాలు గిరిజారాణి పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా
### నైపుణ్యాభివృద్ధి అధికారి టీ.చాముండేశ్వర రావు

**అనకాపల్లి, నవంబర్ 19, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా అచ్యుతాపురం ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల నందు ఈనెల 21 న పరవాడలో గల రిఫ్రా టెక్నిక్ కంపెనీ తో మినీ జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి. చాముండేశ్వరరావు గారు తెలియజేసారు. ఈ ఇంటర్వ్యూలకు ఐ.టి.(ఫిట్టర్,వెల్డర్, మెకానికల్, ఎలక్ట్రికల్) చదువుకొని 18 నుండి 25 సం.ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని మరిన్ని వివరాలకు 7036363272 నంబర్ ను సంప్రదించాలన్నారు.

# 22 నుంచి విశాఖి - వారణాసి ట్రైన్
### కృషి చేసిన అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి కి పలువురి అభినందన



అనకాపల్లి, మేజర్ న్యూస్ : విశాఖపట్నం నుంచి వారణాశి ట్రైన్ నడపడంతో విశాఖ,అనకాపల్లి జిల్లా వాసుల చిరకాల వాంఛ తీరినట్టయ్యిందని వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు అన్నారు. స్థానిక వివేకానంద నగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎంపీ డాక్టర్ సత్యవతి ని కలిసి అభినందనలు తెలిపారు.పలుమార్లు వారణాసికి ట్రైన్ కోసం పార్లమెంటు లో ప్రస్తావన తీసుకురావడమే గాకుండా కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్విని వైష్ణవ్ ని కలసి ఎన్నో సార్లు విన్నవించారు. చివరికి ఆ కృషి ఫలితంగా సాధించినందుకు ఎంపీ డాక్టర్ సత్యవతి కి రమణ అప్పారావు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని పోలీస్ స్టేషన్లలో అధికారులు రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్



**విశాఖట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** విశాఖ నగర పోలీస్ కమీషనర్ డా.ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్. గారి ఆదేశాలతో నగరంలో అన్ని పోలీస్ స్టేషన్లలో అధికారులు రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి, సత్ప్రవర్తనతో వ్యవహరిస్తే రౌడీ షీట్ తొలగిస్తామని, ఎవరైనా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించేదిలేదని, అటువంటి వారిపై పీడీ యాక్ట్ అమలుపరుచుట, నగర బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలి

**విశాఖట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు , వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాను మేరకు ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు ఇంచార్జ్ మరియు వార్డు అధ్యక్షులు అలుపన కనకారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 22/11/23 అనగా బుధవారం దక్షిణ నియోజకవర్గంలో జరగబోయే సాధికారిక బస్సు యాత్ర విజయవంతం చేయాలని కోరుతూ 2024 ఎలక్షన్లో శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ నియోజకవర్గం నుండి మూడవసారి ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలని మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలని వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం జరిగినది

## సోమవారం “జగనన్నకు చెబుదాం” కార్యక్రమం నిర్వహణ
### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

**విశాఖట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** సోమవారం “ జగనన్నకు చెబుదాం “ కార్యక్రమం నిర్వహించబడుతుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు జివిఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో “జగనన్నకు చెబుదాం” (స్పందన) కార్యక్రమం సోమవారం తేదీ 20/ 11/ 2023 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. నగర ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో తెలియపరచవచ్చునని ఈ సందర్భంగా కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## 56వ గ్రంధాలయ వారోత్సవాల



**భీమునిపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్ :** 56వ గ్రంథాలయ వారోత్స వాలు పురస్కరించు కొని శ్రీమతి ఇందిర గాంధీ జయంతి సందర్భంగా శాఖా గ్రంధాల అధికారి ఎస్. మహేష్ ఆధ్వర్యంలో ముఖ్య ఆతిదులు చేతుల మీదుగా ఇందిర గాంధీ చిత్ర పటం కు దండ వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇందిర గాంధీ పై పోటీలు నిర్వహించారు. ముఖ్య అధితులుగా మాజీ కౌన్సిలర్ మైల్లపల్లి లక్ష్మణ రావు, దత్తి ఈశ్వరరావు, కె. రాజు పాలుగోన్నారు.

## తుఫాను పోయిందివరిపంట కోతలు మొదలయ్యాయి.



**పద్మనాభం,నవంబర్ 19, మేజర్ న్యూస్ :** ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను పోవడం వల్ల రైతులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో మండలంలో వివిధ గ్రామాలలో వరిపంట కోతలు ప్రారంభమయ్యాయి. అయితే తుఫాను వస్తుందని ప్రసార మాద్యమాలలో వార్తలు రావడంతో రైతుల గుండెలలో గుబులు పుట్టింది. దీంతో సంవత్సరం పాటు మనుషులు తినాల్సిన తిండిగింజలు, పశు వులు తినాల్సిన వరిగడ్డిని నష్టపోతున్నామని భయంతో రైతులు వరిపంటను కొయ్యకుండా మడులలో వదిలేశారు. అయితే తుఫాను పోవడం వల్ల వరిపంట కోతలలో రైతులు నిమగ్నమయ్యారు. అయితే మండలంలో అన్ని గ్రామాలలో రైతులు అందరూ ఒకేసారి కోతలు మొదలుపెట్టడంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. దీంతో కూలీలు రోజుకి ఏడు వందలపై బడి సంపాదిం చుకుంటున్నారు.

## ఇందిరాగాంధీ జయంతి, జాతీయ మహిళా దినోత్సవం



**విశాఖట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** 56వ జాతీయ వారోత్సవాలు భాగంగా పూర్ణ మార్కెట్ ఏరియా రంగీజ్ వీధి, బాలల శాఖ గ్రంథాలయంలో తేదీ 19 - 11- 2023న శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి, జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పునీత అన్నమ్మ పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీమతి కరణం. జయంతి గారు విచ్చేసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించడం జరిగింది శ్రీమతి ఇందిరా గాంధీ జీవిత చరిత్రను, సమాజంలో మహిళల పాత్రలను వివరించడం జరిగింది కార్యక్రమంలో కే. జయమ్మ, పి శశికళ వీ.ధన జె.లక్ష్మి ఏ. దన వై. పద్మ పాఠకులు విద్యార్థిని విద్యార్థుపాఠకులు లు పాల్గొన్నారు అని గ్రంథాల అధికారి టీ పోలి తల్లి తెలియజేశారరు ఈ సందర్భంగా మహిళలకు మ్యూజికల్ చైర్ పోటీలు, లెమన్ స్పూన్ ముగ్గుల పోటీలు, విద్యార్థిని విద్యార్థులకు చెస్ క్యారమ్స్ పోటీలు నిర్వహించడమైనది

## బీజేపీ ఎస్సీ మోర్చా విశాఖపట్నం జిల్లా ఆధ్వర్యంలో బిక్ష నిరసన కార్యక్రమం



**భీమునిపట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు గుడిసె దేవానంద్ గారి ఆదేశాలు మేరకు బిక్ష నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ ఎస్ ఎఫ్ డి సి ఎస్సీ సబ్ ప్లాన్ పథకం ద్వారా ఎస్సీ /ఎస్.టి ల అభివృద్ధి కోసం కేటాయించిన నిధలను , వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేయకపోవడం వలన రాష్ట్రం లోని అన్ని అసెంబ్లీ ఎమ్మెల్యేలు (భీమిలి ఎమ్.ఎల్. ఏ. అవంతి శ్రీనివాస్, సౌత్ ఎమ్. ఎల్. ఎ. వి. గణేష్, మినిస్టర్ గుడివాడ అమరనాథ్) ఇల్లు కార్యాలయం వద్ద బిక్షాటన నిర్వహిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు సంజీవ రావుసెక్రటరీ, బీజేపీ ఎస్సీ మోర్చ ,గనిరెడ్డి. రాకేష్ చంద్ర, ప్రెసిడెంట్కె .విజయ్ లక్ష్మి సెక్రటరీ బీజేపీ ఎస్సీ మోర్చా ఏపీ స్టేట్,ఆరెపల్లి హర్షద్, జామి శ్రీనివాస్, మాధవిలత,ఎమ్..ప్రకాష్, చంటి, బాను, లీల తదితరులు పాలుగోన్నారు.

# క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి
### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని రాణించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె హుడా పార్కులో ఎచివర్స్ రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్కేటింగ్ పోటీల్లో పాల్గొని విజేతలగా నిలిచిన చిన్నారులకు మెడల్స్ ను అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని వాటిలో రాణించాలని అందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉండాలన్నారు. ఎచివర్స్ రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ కోచ్ సత్య ఆధ్వర్యంలో స్కేటింగ్ పోటీల్లో చిన్నారులకు మంచి తరిపేది ఇవ్వడంతో పాటు వారు నేషనల్ స్టేట్ డిస్టిక్ లెవెల్ లో రాణిస్తున్నారని తెలిపారు. మెడల్స్, స్టేట్ లెవెల్ లో 12 మెడల్స్, డిస్టిక్ లెవెల్ లో 32 మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారికి మెడల్స్ ను అందించారు. ఇక్కడ రాణించిన విద్యార్థులు నేషనల్ ఆడేందుకు చండీగర్ వెళ్తారని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ప్రాథమిక ఇస్తున్నారని ప్రతి పాఠశాలలో క్రీడల కొరకు ప్రత్యేక కోచ్ తో పాటు ఆటలాడుకునే పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే విశాఖ నగరం నుండి ఎంతోమంది క్రీడాకారులు నేషనల్ , ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడారని తెలిపారు.

## వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కు గోపాలపట్నంలో భారీ స్క్రీన్ ఏర్పాటుచేసిన శ్రీ ఆడారి ఆనంద్ కుమార్



**విశాఖట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** మ్యాచ్ వీక్షించేందుకు భారీగా వచ్చిన క్రీడాభిమానులు.చచ క్రీడాభిమానులు తో కలిసిపోయి మ్యాచ్ ను వీక్షించిన వైఎస్ఆర్సిపి నాయకులు.చచ భారత్ –ఆస్ట్రేలియా మధ్య ఆదివారం జరుగుతున్న వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ను క్రీడాభిమానులు వీక్షించేందుకు వీలుగా వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారు భారీ స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గోపాలపట్నం సౌజన్య , సుకన్య థియేటర్ల ఆవరణంలోని పార్కింగ్ ప్రాంతంలో ఈ స్క్రీన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారు ఏర్పాటుచేసిన ఈ స్క్రీన్ దగ్గరకు గోపాలపట్నం ఎన్ఏడి కొత్త రోడ్డు , బుచ్చిరాజుపాలెం పరిసర ప్రాంతాల క్రీడాభిమానులు అధిక సంఖ్యలో వచ్చి చప్పట్లు కొడుతూ... కేరింతల కొడుతూ క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. కమాన్ ఇండియా అంటూ క్రీడాభిమానుల అరుపులతో ఈ ప్రాంతం హోరెత్తిపోయింది. క్రీడాభిమానుల సౌకర్యార్థం ఈ ప్రాంగణంలో శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారు స్నాక్స్, పానీ పూరి... చాట్... మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర రావు గారు , నాయకులు గుణి శెట్టి శ్రీనివాసరావు గారు, ఐతం శెట్టి గోపి గారు, గొర్లె అప్పలస్వామి నాయుడు గారు, నమ్మి శ్రీను గారు , కార్యకర్తలు క్రీడాభిమానులతో కలిసిపోయి స్థాయిని, వయసును మరిచి పూర్తిగా క్రీడాలోకంలోకి వెళ్లి మ్యాచ్ ను వీక్షించారు. ప్రేక్షకులతో సమానంగా చప్పట్లు కొడుతూ వారిని ఉత్సాహపరిచారు. తాము అభిమానించే నాయకులు వారితోపాటు మ్యాచ్ ను వీక్షించడంతో ప్రేక్షకులు ఆనందంతో పరవశించి ఉబ్బితబ్బిలయ్యి మరింత ఉత్సాహంగా స్క్రీన్ ఆవరణంలో సందడి చేశా



# పోలమాంబ అమ్మవారు జాతర తేదీలు ఖరారు



మక్కువ,నవంబర్19(మేజర్‌న్యూస్)పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలోగల శంబర గ్రామములో ఎన్నో యేండ్లు చరిత్ర కలిగి, కొలువై అనేక ప్రాంతాల నుండి తరలి వస్తున్న భక్తులు పూజలందుకుంటున్న ఇలవేల్పు ఉత్తరాంధ్రుల కొంగుబంగారం, గిరిజనుల ఆరాధ్య దేవత, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవముల తేదీలను 2024 సంవత్సరాణికిగాను నిర్ధారించడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహనాధికారి వివి సూర్యనారాయణ తెలిపేరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ట్రష్టు బోర్డు చైర్మన్ పూడి ద్లోనాయుడు, ధర్మకర్తలి మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు అందరి సమక్షంలో మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ విధంగా జాతర తేదీలను నిర్ణయించడం జరిగిందన్నారు. శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర ఉత్సవాళ్ళో ముందుగా శ్రీ పెద్ద పోలమ్మ సనప చాటింపు తే 18/12/2023 దితో ప్రారంభమవుతుంధన్నారు. శ్రీ అమ్మవారి ప్రధాన జాతర ఉత్సవములు 2024 జనవరి 22వ తేదీన తోలేళ్లు ఉత్సవరే, 23న సిరిమాను సంబరం, 24న అనుపోత్సవం, 30న మారుజాతర (2 వ మంగళవారం) ఉత్సవం జరుపుటకు నిర్ణయించారు. తదుపరి 10 వారాలుపాటు అనగా 6/2/2024 దిన 3 వ మంగళవారం, నుండి తే 26/3/2024 దిన10వ మంగళవారం వరకు నిర్ణయించడం జరిగిందన్నారు. తేదీ 26/3/2024దిన పదవ మంగళవారం నాడు చండీ హోమం,మహా అన్నదానం జరుపుటకు ముహూర్తం నిర్ణయించడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా ఆలయ కార్యనిర్వహణాధికారి వివి సూర్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ప్రముఖ గిరిజన ఆరాధ్య దేవతగా పేరు ప్రఖ్యాతులు పొంది, ఆంధ్ర రాష్ట్ర గిరిజన దేవతగా రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర ఉత్సవములు ఈ సంవత్సరం అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, సేవకులు అందరూ కూడా మీ యొక్క సంపూర్ణ సహాయ సహకారాలను అందించి మాకు తోడ్పాటు ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కోరడమైందన్నారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతీ ఒక్కరూ వారి యొక్క సంపూర్ణ సహకారాలు అందిస్తామని తెలిపియున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయధర్మకర్తల మండలి చైర్మన్ పూడి దాలినాయుడు, ఎంపిటిసి తీళ్ల ప్లోనాయుడు, ధర్మకర్తలు అల్లు తిరుపతినాయుడు, పుర్రు చిన్నారావు, యేగిరెడ్డి రాములమ్మ, గొంగాడ వెంకట రమణమ్మ, ఉప సర్పంచ్ అళ్లు వెంకటరమణ, మాజీ చైర్మన్లు గంజి కాశి నాయుడు, వసంతల భాస్కరావు, తీళ్ళ శ్రీరాములు, రివున్నాయులు, గిరడ శ్రీనివాసరావు, పి సివున్నాయుడు, కుప్పిలి రాజగోపాల్, గ్రామ పెద్దలు, సేవకులు ఆలయ ఆశాదీలు, చౌక్కాపు బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండులు, పాలు పంపిణీ



**భీమునిపట్నం, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** స్వర్గీయ భారత మాజీ మహిళా ప్రధమ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా భీమునిపట్నం నియోజకవర్గం నందు గవర్నమెంట్ హాస్పటల్ లో బాలింతలకు, ఇతర రోగులకు పండ్లు పంచడం జరిగినది .ఈ కార్యక్రమంలో భీముని పట్నం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు తెడ్డు రామదాసు విచ్చేసి పండ్లు పంచడం జరిగినది. తెడ్డు రామదాసు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని ఇందిరమ్మ 1917 నవంబర్ 19న జవహర్లాల్ కమలా నెహ్రూ లకు జన్మించి జవహర్లాల్ నెహ్రూ కుమార్తె ఇందిరా ప్రియదర్శినిగా తన నాలుగు ఏటనే దేశభక్తికి అంకురార్పణ చేసినారు. చిన్నతనంలోనే తన తాతను తండ్రిని బ్రిటిష్ వారు అరెస్టు చేసి నప్పుడు పోలీసు వారికి పిడికిలి బిగించి బెదిరించారు .తన విద్యాభ్యాసం ఢిల్లీ అలహా బాదు లోనూ జెనీవా కాన్వెంట్లలోనూ %ఎ%ఆక్స్ఫర్డ్ కళాశాలలోనూ విద్య అభ్యసించారు. ఫిరోజ్ గాంధీ గారితో వివాహం ఇద్దరు సంతానం అందులో మన మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ ,సంజయ్ గాంధీలు మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత తన తండ్రి నెహ్రూ గారు ప్రధాని అయితే ఇందిరమ్మ తన తండ్రిని అనుసరించి దేశ సేవకి నిశ్చయించుకున్నారు .కాంగ్రెస్ పార్టీలో సభ్యులుగా చేరి 1959లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఏకదాటిపై నిలబెట్టి లాల్ బహదూర్ శాస్త్రి గారి ప్రధానిగా తన మంత్రివర్గంలో సమాచార ప్రసార శాఖను చేసి పార్లమెంటరీ పార్టీ కాంగ్రెస్ నాయకురాలుగా, భారత మొదట మహిళా ప్రధానిగా, నాలుగు పర్యాయాలు చేసి రాజభరణాలు రద్దు ,బ్యాంకుల జాతీయకరణ విశాఖ స్టీల్ ప్లాంట్ రాజకీయ కల్లోలం లో అత్యవసర పరిస్థితి నీ మరియు ఎన్నో సంస్కరణలు ఈ దేశానికి దేశ ప్రజలకు ఎంతో సంక్షేమాన్ని అందించి ప్రధానిగా ఉంటూనే గరీబీ హటావో అనే నినాదంతో అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషిచేసి ఉక్కు మహిళగా సుదీర్ఘకాలం ప్రధానిగా చేసి తన అంగ రక్షకుల చేతుల్లో తుపాకులకు బలయ్యారు. అటువంటి మహనీయురాలు ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని రోగులకు ,బాధితులకు, పండ్లను పంపిణీ చేయడం జరిగిన దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిమ్మకాయల పైడిరాజు, వాసుపల్లి ఎల్లయ్య, స్థానిక హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఇందిరమ్మకు ఘన నివాళులు



**విశాఖట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 106వ జయంతి సందర్భంగా ఉక్కునగరం ఇందిరాగాంధీ పార్కులో గల ఆమె విగ్రహానికి ఇంటక్ యూనియన్ ఆధ్వర్యంలో ఆమెకు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఇంటక్ యూనియన్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం రావడానికి మాజీ ప్రధాని ఇందిరా గాంధీనే కారణమని,స్వర్గీయ అమృతరావు దీక్షతో విశాఖలోనే ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకొని బాలచెరువు వద్ద ఇందిరాగాంధీ శంఖుస్థాపన చేసారని,దివంగత ప్రధాని పివి సరసింహారావు విశాఖ ఉక్కును జాతికి అంకితం చేసారని,అప్పటి నుండి 3మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం నుండి 7.2మిలియన్ టన్నుల సామర్థ్యంకు విస్తరించుకో గలిగామని, లక్షల మందికి ఉపాధి కల్పించిందని కానీ ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం నూరు శాతం అమ్మాలని చూడడం అన్యామని అన్నారు.బ్లాస్ట్ ఫర్నేస్ 3ను తిరిగి పునరుద్ధరించాలని, నాలుగు సంవత్సరాలుగా కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా యాజమాన్యం పక్కన పెట్టిందని,కేంద్రం ఉక్కు యాజమాన్యం కార్మిక సంక్షేమం చూడాలని ఇంటక్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇందిరా గాంధీ 20 సూత్రాలను అనుసరించి గరీబ్ హటావో దేశ్ బచావో అను నినాదంతో దేశ ప్రజల మనస్సులో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని అన్నారు.ప్రభుత్వరంగ సంస్థలే దేశ ఆధునిక దేవాలయాలనే నినాదంతో నాడు నిర్మించిన ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరునిపై వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కారు రమణ,మంత్రి గోపీనాథ్,సుదర్శన్,మింది దేవుడు,రాథోడ్, కోరాడ వెంకట్రావు,జెర్రిపోతుల మోహన్ కుమార్,మధు,నాయక్ పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ చుక్క వరలక్ష్మి పరామర్శించిన శ్రీ ఆడారి ఆనంద్



**విశాఖట్నం, నవంబర్ 19, మేజర్‌న్యూస్:** ఇటీవల అనారోగ్యానికి గురైన మార్కెట్ కమిటీ డైరెక్టర్ (58వ వార్డు) చుక్క వరలక్ష్మి గారిని శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారు ఆదివారం పరామర్శించారు. ఈ మేరకు పిలకవానిపాలెంలోని తన స్వగృహానికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొవాలని ఆయన కోరుకున్నారు. శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారితో పాటు వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఆమెను పరామర్శించారు

**విలేకరులు కావలెను**

బడుగు, బలహీన వర్గాల ఐక్యతాగళాన్ని 'కలం'తో వినిపిస్తూ..
సంచలన దినపత్రికగా వెలుగొందుతున్న
నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు విలేకరులు కావలెను.
ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఖాళీగా వున్న ప్రాంతాలు మండలాల్లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు కావలెను.

**ఖాళీగా వున్న ప్రాంతాలు, మండలాలు ఇవే..**

**సీతమ్మధార, ఎంవీపీ కాలనీ, రైల్వే న్యూకాలనీ, వన్‌టౌన్, జ్ఞానాపురం, అక్కిరెడ్డిపాలెం, ములగాడ, గోపాలపట్నం, పెందుర్తి, సబ్బవరం, కె.కోటపాడు**

ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంప్రదించాల్సిన నెంబర్లు:
7207720737, 9618128969,
9848238376

సూర్య
డోర్ నెం. 50-109-4, ఈనాడు పాత కార్యాలయం గేటు ఎదుట రోడ్డు
సీతమ్మధార, విశాఖపట్నం- 530013

## ఆలయానికి మూడు సెంట్లు

# స్థలం విరాళం అభినందనీయం



మునగపాక, నవంబర్ 19, మేజర్‌న్యూస్: పాటిపల్లిమాజీ సర్పంచ్ ఆదారి అప్పలనాయుడు జ్ఞాపకార్థం దుర్గమాంబ ఆలయ నిర్మాణానికి మూడు సెంట్లు స్థలాన్ని విరాళంగా అందించిన వారి కుమారులు అభినందనీయులని సర్పంచ్ ఆదారి కృష్ణవేణి త్రిమూర్తులు అన్నారు. పాటిపల్లి దుర్గమాంబ ఆలయ అభివృద్ధికి మాజీ సర్పంచ్ అప్పలనాయుడు కుమారులు డాక్టర్ ఏ ఏ నాయుడు డాక్టర్ ఏ రామ్మోహన్రావు ఆదారిఅప్పారావు గుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పందించే హృదయం వ్యవస్థాపకులు ఏవీఎన్ మూర్తి దుర్గమాంబ ఆలయ కమిటీ చైర్మన్ ఆదారి రామకోటి ఆలయ మాజీ చైర్మన్ ఆదారి అప్పారావు, గణేష్ నాయుడు, లక్ష్మణరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ డివిజన్ ఆఫీసులో బి.వి ప్రొవిషన్

# నిధులతో విద్యుత్తు వాటర్ సదుపాయం

### డివిజన్ కార్యాలయం నకు 90 లక్షలు డి.ఎఫ్.ఓ బంగ్లా గృహ నిర్మాణం నకు 60 లక్షలు, క్రిష్ణాపురం ఈటివి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే టూరిస్టులకు 25 లక్షలు



చింతపల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్: ప్రధాన ముఖ్య అతిథి సంరక్షణ అధికారి అటవి దళాదిపతి ముఖ్యవణ్య ప్రాణుల సంరక్షణ అధికారి ఆంధ్ర ప్రదేశ్ శ్రీ వై మధుసూదన్ రెడ్డి వై ఎస్ ఎఫ్ ఆరుకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిహెచ్ సూర్యనారాయణ డిఎఫ్ఓ చేతుల మీదుగా శిలపలకలు శంకుస్థాపన చేశారు. చింతపల్లి ఫారెస్ట్ డివిజన్ ఆఫీసులో బి వి ప్రొవిషన్ నిధులతో డివిజన్ ఆఫీస్ కార్యాలయం నకు 90 లక్షలు డి ఎఫ్ ఓ బంగ్లా గృహ నిర్మాణం నకు 60 లక్షలు మరియు క్రిష్ణాపురం ఈటిఐ ఇతర ప్రాంతాల నుంచి వచ్చే టూరిస్టులకు 25 లక్షల రూపాయలతో విద్యుత్తు వాటర్ సదుపాయం వాష్ రూమ్స్ శ్రీ వై మధుసూదన రెడ్డి వై ఎస్ ఎఫ్ సహకారంతో కల్పిస్తున్నట్లు సిహెచ్ సూర్యనారాయణ డీ ఎఫ్ ఓ తెలిపారు త్వరలోనే టెండర్ పెట్టి మూడు నాలుగు నెలల్లో పనులను పూర్తి చేసి చింతపల్లి డివిజన్ ఆఫీసులో మంచి ఆఫీస్ గా తీర్చిదిద్ది చూపించాలని ఆయన అభిప్రాయం తెలియపరిచారు, అలగే డిసెంబర్ మొదట వారంలో ఇతర ప్రాంతలు నుంచి వచ్చే టూరిస్టులకు అన్ని సదుపాయాలతో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు అందుగాను ముందుగా వచ్చే టూరిస్టులు ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవల్సి ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఫారెస్ట్ ఉన్నతాధికారులు ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేశఖండ నరుసుము పెంపు

# ఈవో సూర్యనారాయణ వెల్లడి



గరుగుబిల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్: తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు కోదండ రామస్వామి ఆలయంలో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు కేశఖండన రుసుమును పెంచడం జరిగిందని దేవస్థానం కార్య నిర్వాహణాధికారి వివి సూర్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు ఈవో స్థానిక విలేకరులకు వివరాలను తెలియజేశారు. ప్రస్తుతం కేశఖండన నిమిత్తం 25 రూపాయలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. అయితే దేవాదాయ, ధర్మా దాయశాఖ ఉన్నతాధి కారుల ఆదేశాలు మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు కోదండ రామస్వామి ట్రస్ట్ బోర్డు తీర్మానం మేరకు 40 రూపాయలకు పెంచామన్నారు. ఈ మేరకు భక్తులు ఈ విషయమును గమనించాలని దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి సూర్యనారాయణ కోరారు. అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రక్తదాన శిబిరంకు స్పందన



గొలుగొండ, నవంబర్ 19, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం ఏఎల్పురం ఎంపియుపి పాఠశాలలో ఆదివారం శ్రీసత్యసాయి బాబా 98వ జన్మదినం సందర్భంగా శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఏఎల్పురం, కొంగసింగి, పాతకేడిపేట, రామచంద్రపురం గ్రామాల నుండి సుమారు 100 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

### కేడిపేట ఎస్సై ఉపేంద్ర




గొలుగొండ, నవంబర్ 19, మేజర్‌న్యూస్: దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని కేడిపేట ఎస్సై ఉపేంద్ర కోరారు. గొలుగొండ మండలం ఏఎల్ పురం గ్రామంలో ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బ్యాంకు నుంచి విత్ డ్రా చేసిన అమౌంట్ ఇంటికి తెచ్చేవరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా డబ్బును దొంగిలించే అవకాశం ఉందన్నారు. ఏటీఎం పిన్ ఎవరికి చెప్పకూడదన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

# మానవత్వమా నీ చిరునామా ఎక్కడ?

రావికమతం, నవంబర్ 19, మేజర్‌న్యూస్: రద్దీగా ఉన్న రహదారి రణ గోణ ధ్వనులు రయ్ రయ్ అంటూ వాహనాల పరుగులు ప్రజా సేవ కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వ మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన రోడ్డుపై 6 నెలలుగా నడవలేని స్థితిలో వృద్ధుడు రాత్రి పగలు ఎండకు ఎండుతూ వానకి తడుస్తూ చలికి వణుకుతూ పడుకొని ఉన్నారు అయినవారు ఉన్నారో లేదో తెలియదు కనీసం బిక్షం వేద్దామన్న పక్కకు వెళ్లలేని తీవ్ర దుర్గంధం కళ్ళేదుటే కదలలేని స్థితిలో మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ ఎవరికీ పట్టనట్టు నిత్య కార్యాచరణతో మండల కేంద్ర వాసులు అతనిని దాటుకొనే బిజీ బిజీ గా ఉరుకులు పరుగులు పెడుతూనే ఉన్నారు అచేతన స్థితిలో ఉన్న వృద్ధుడు కు అడపాదడపా ఏ మానవతా వాదో గుక్కెడు మంచినీళ్లు కొద్దిగా బువ్వ అందిస్తున్నా ఆ తరువాత ఏమిటన్నదే ప్రశ్న ఈ వృద్ధుడు మరణిస్తే తప్పు ఎవరిది?

# షిరిడిసాయి ఆలయంలో సుదర్శనహోమంలు

### పాల్గొన్న పలు ప్రాంతాలకు చెందిన భక్తులు



గరుగుబిల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హోమములు కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హోమములు జరిపించు కున్నారు. ఈ మేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, తదితరపూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హోమములు కార్యక్రమంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్ఠాపకులు ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో అర్చకులు సత్తె. నరసింహా చార్యులు ఆధ్వర్యంలో సుదర్శన హోమంలు కార్యక్రమమును నిర్వహించామని కమిటీ సభ్యులు తెలిపారు. అదే విధముగా పార్వతీపురం మన్యంజిల్లా నుంచి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హోమము కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

# మహిళల రక్షణకు దిశయా ప్జి

### గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు వెల్లడి



గరుగుబిల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయములో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఆదివారం దిశ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసంద ర్భంగా గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి చిన్నారావు, కృష్ణమోహన్ లు, మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నా రు. అదేవిధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా దిశ చట్టమును తీసుకురావడం జరిగింద న్నారు. స్మార్ట్ ఫోన్లో ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుంటే ఆపద సమయంలో చిన్న బటన్ నొక్కిన అనంతరం ఐదు నిమిషాల్లో పోలీసులు సంఘటన ప్రదేశముకు చేరుకునేలా ఈయాప్‌ను తయారు చేయడం జరిగింద న్నారు. ఈ మేరకు మహిళా పోలీసులు గుంట్రెడ్డి పుష్ప తదితరులు దిశ యాప్ పై పలువురికి అవగాహన కల్పించారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, మరియు క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగిందని శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.

# వాడ్రాపల్లిలో పూర్వ విద్యార్థుల కలయిక



మునగపాక, నవంబర్ 19, మేజర్‌న్యూస్: మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 సంవత్సరాలు క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం వాడ్రాపల్లి ఆవ వద్ద కలుసుకొని చిన్ననాటి ముచ్చట్లను నెమరు వేసుకున్నారు. మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 2003లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ కలయిక లో పాల్గొన్నారు. మిత్రుల కలయిక కోసం ఢిల్లీలో స్థిరపడిన బీశెట్టి పూర్ణ సన్యాసిరావు గుజరాత్ లో స్థిరపడిన మంత్రి శ్రీనివాసరావు ప్రత్యేకంగా మిత్రులను కలుసుకోవడం కోసం రావడంతో ప్రత్యేకంగా నిలిచారు. మిత్రులందరికీ వాడ్రాపల్లిలో పూర్వ విద్యార్థులు కలయికకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మల్ల జోగినాయుడు, కర్రీ ప్రసాద్ శ్రవణ్ గోపి తులసి అన్నపూర్ణ జ్యోతి సంతోషి దొడ్డి రాము సూర్యనారాయణ మొల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళపాలెం- నర్సీపట్నం రోడ్డుపై బైఠయించి

# నిరసన తెలిపిన టీడీపీ జనసేన శ్రేణులు



కశింకోట, నవంబర్ 19, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రోడ్లపై గుంతలు పూడ్చలేని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెడతామని చెప్పడం హాస్యాస్పదం అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, నియోజకవర్గ జనసేన ఇంచార్జీ పరుచూరి భాస్కరరావు ఎద్దేవా చేశారు. ఆదివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు కశింకోట మండలం, తాళ్ళపాలెం గ్రామంలో తాళ్ళపాలెం- నర్సీపట్నం రోడ్డుపై వారు బైఠాయించారు. గుంతలు పడిన రోడ్డులో నల్ల కళ్లద్దాలు పెట్టుకొని మంత్రి గుడివాడ అమర్నాథ్ దొంగలు లాగా తిరుగుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, ఉగ్గీన రమణ మూర్తి, వేగి గోపీ కృష్ణ, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు,ఓమ్మి సత్తిబాబు, మజ్జి నిరంజన్ కుమార్, పచ్చికూర రాము,ఎంపీటీసీ లు నాయుడు, షేక్ దర్గా, నైనం శెట్టి రమణ రావు, రమేష్, సీరం వెంకట లక్ష్మీ, జనసేన నాయకులు పావాడ కామరాజు, మంగా ఈశ్వర్,బుద్ది రెడ్డి మోహన్, కర్రి గోవిందు, సంతోష్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

### మహిళ సమ్మేళనం కార్యక్రమం ముఖ్య అతిథులుగా ముత్యాల వెంకటేశ్వరరావు తనయులు ముత్యాల సతీష్, ముత్యాల రాజేష్



మునగపాక, నవంబర్ 19, మేజర్‌న్యూస్: జిల్లావాసులు సుభిక్షంగా సురక్షంగా ఉండాలనే ఉదేశ్యంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ముత్యాల ఇండస్ట్రీస్ ఆఫ్ కంపెనీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) సేవలు అమోఘమని స్థానిక మహిళలు ప్రశంసించారు. బుధవారం ఎలమంచిలి నియోజకవర్గ పరిధి మునగపాక, మండలం మధ్య వీధిలో నిర్వహించిన మహిళా సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయులు ముత్యాల సతీష్ బాబు, ముత్యాల రాజేష్ బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలకు ఆటల పోటీలు, నిత్యవసర వస్తువులను ముత్యాల సతీష్ - రాజేష్ ఆధ్వర్యం లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదమ్ములు మాట్లాడుతూ, ఎంవిఆర్ ట్రస్ట్ అనేది జిల్లావాసులకు ఒక వరమని, నాన్నగారు మన ప్రాంతవాసులను, తన కుటుంబ సభ్యులుగా భావించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, వాటి కొరకు మీరు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై, మనందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మనకి అండదండ లుగా నిలుస్తున్న నాన్నగారిని మీరందరూ ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్న నాన్నగారికి మీయొక్క సపోర్ట్ కావాలన్నారు. ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబులెన్స్ సర్వీసులు, ఉచిత నిత్య తీర్థయాత్రలు, మెడికల్ క్యాంపులో వంటివి మీ యొక్క ఆధారా భిమానులతో నిరంతరం కొనసాగుతు న్నాయన్నారు. ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయనకు కొడుకులుగా పుట్టడం మా పూర్వజన సుకృతమన్నారు. ఈ మేరకు అన్నదమ్ములను స్థానిక మహిళలు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునగపాక గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు ట్రస్ట్ సభ్యులు యువసేన సభ్యులు సంజు బాబు టీం తో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ విద్యార్థినీ ఆకాల మరణం ఆగని ఆశ్రమ విద్యార్థి

### విద్యార్థినిల మరణాలు స్పందించని ప్రభుత్వం డా..వంపూరు గంగులయ్య జన సేనపార్టీ పాడేరు

చింతపల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్: చింతపల్లి మండలం వంగసార ఆశ్రమ పాఠశాలలో 5వ క్లాస్ చదువుకుంటున్న జి.మాడుగుల మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన వంతల దీవెన గత వారం క్రితం అస్వస్థతతో బాధపడుతుందని పాఠశాల యాజమాన్యం తల్లితండ్రులకు కబురు చేశారు వెంటనే దీవెన ని గ్రామనికి తీసుకొచ్చి చికిత్స కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించక ముందే ఆమె మరణించింది. ఈ విషయం తెలుసుకున్న జనసేనపార్టీ నాయకులు ఆ పార్టీ ఇన్చార్జ్ డా..వంపూరు గంగులయ్య ఆమె అంతక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేము ఖచ్చితంగా ఈ మరణం సహజ మరణంగా బావించట్లేదు? ఇది స్వయంగా ప్రభుత్వం చేసిన హత్యలు? ఇలాంటివి జిల్లా వ్యాప్తంగా ఎందరో విద్యార్థులు ఇలా అకారణంగా మృతిచెందడం గత కొంతకాలం నుంచి చూస్తూనే ఉన్నాం. ఈ ప్రభుత్వం వచ్చిన నుంచి ఇటువంటి మరణాలు ఎక్కువయ్యింది కారణాలు స్పష్టంగా తెలుస్తోంది గతంలో ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు ఆరోగ్యానికి సంబంధించిన సమగ్ర ఆరోగ్య విషయాలు పర్యవేక్షించడానికి ఆరోగ్య కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తూ సేవ చేసే వారు. ప్రస్తుత ప్రభుత్వం వాళ్ళని తొలగించి వారి పొట్టకొట్టడమే గాకుండా విద్యార్థుల ప్రాణాలను బలితీసుకుంటుంది. ఇంకెంత మంది ఇలా మరణించాలి మన అధివాసిలపిల్లలంటే ప్రభుత్వానికి ఇంత చిన్న చూపా? ఈ ప్రబుత్వాలకి, కనీసం ప్రజా ప్రతినిధులకి కించిత్తూ చలనం లేదా? ఇలా మరణిస్తున్న కూడా మనం మేల్కొలేమా? ఇది ఖచ్చితంగా ప్రభుత్వం తమ స్వలాభం కోసం వ్యూహాత్మక హత్యల ఎతుగడ అనుకోవాలి. వారి రాజకీయ లబ్ధికోసం మన భవిష్యత్ తరాలు నేల రాలిపోవాల? ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏమి సమాధానం చెప్తారు? స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఏ సమాదానం చెప్తారు? వారి రాజకీయాలు బానిసత్వానికి నకలు! అందుకేమన బ్రతుకులు ఇలా తగలబెడుతున్నారన్నారు. అభం శుభం తెలియని వంతల దీవెన అంతక్రియలు కేవలం ఆమె మరణానికి అంతక్రియలుగా మేము బావించలేము? ప్రభుత్వాలు ఆదివాసీ ప్రజల భవిష్యత్ తరాలపై చేసే హత్యాకాండ గా బావిస్తున్నామన్నారు. ఈ అంతక్రియాల్లో లీగల్ అడ్వైజర్ కిల్లో రాజన్, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, తాంగుల రమేష్, భానుప్రసాద్, సుర్ల సుమన్, మజ్జి నగేష్, తదితరులు పాల్గొని ఆమెకు నివాళులు అర్పించారు.

# పేద రైతుల చిరకాల భూ సమస్యలకు చరమగీతం

### - పేదల భూములుపై సర్వహక్కులు కల్పించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదే - ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడు



గరుగుబిల్లి, నవంబర్ 19, మేజర్‌న్యూస్: రవెన్యూ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి పేద రైతుల చిరకాల భూ సమస్యలకు చరమగీతం పాడిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులుఅన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. భూమిలేని పేదలకు భూమిని పంపిణీ చేస్తూ భూములపై సర్వహక్కులు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా భూములు లేని నిరుపేదలకు త్వరలోనే భూ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు 20 ఏళ్ళు పైబడిన 2003 సంవత్సరం కంటే ముందు అసైన్డ్ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించి ఈ భూములకు సర్వహక్కులతో క్రయ విక్రయాలకు రుణాలు పొందడానికి తనఖా పెట్టు కోవడానికి, బహుమతిగా ఇవ్వ డానికి, వారసత్వపు ఆస్తిగా, అందించడానికి వీలుగా వెసులుబాటు కల్పించిన ఘనత జగనన్న ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. అదే విధముగా గత సర్కారు తప్పిదాలతో వివాదాస్పదంగా మారిన చుక్కల భూముల సమస్యను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సునా యాసంగా పరిష్కరించింద న్నారు. ఈచుక్కల భూముల సమస్యను పరిష్క రించేందుకు నిషేధిత ఆస్తులు జాబితా నుంచి తొలగించడం జరిగింద న్నారు. తద్వారా సంబంధిత రైతులకు తమ భూములుపై సర్వహక్కులు లభించాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదే విధముగా నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందనిఎంపిపి రామరావు, జెడ్ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు అన్నారు.

# అందుబాటులోకి అటవీ సందర్శనీయ ప్రాంతాలు



అరకులోయ, నవంబర్ 19, మేజర్‌న్యూస్: దేశ,విదేశీ పర్యాటకుల కోసం అటవీశాఖ కొత్త అందాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతిగాంచిన అందచందాల అరకు లోయకు వచ్చే పర్యాటకులు మరపురాని అనుభూతి పొందేలా ఎకో క్యాంపు సూట్లు, టెంట్లు,ఎకో పార్కు, చిల్డ్రన్స్ పార్క్, నర్సరీ, వాకింగ్ ట్రాక్స్,ఎకో కార్యాలయాన్ని అందుబాటులోకి తెచ్చారు. అడవుల పరిరక్షణ పై అవగాహన కల్పించడమే కాకుండా పర్యాటకులు మైమరిచిపోయేలా అటవీశాఖ అంజోడ, శాంతినగర్ లలో కొత్త వసతులు అందుబాటులో తెచ్చింది. అంతేకాకుండా స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి ఎదురుగా ఉన్న అటవీశాఖ అతిధి గృహాన్ని కూడా ప్రత్యేక ఆకర్షణగా ఉండేలా, ఆధునిక హంగులతో పర్యాటకుల రుచులకు అనుగుణంగా స్థానిక వనరులతో పార్కును కూడా తీర్చిదిద్దారు. ఆహ్లాదకర వాతావరణంలో తనివి తీరా ఎంజాయ్ చేసేలా ఈ ప్రాంతాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు. ఖాళీగా ఉన్న స్థలాలను సందర్శనీయ ప్రాంతాలుగా తీర్చిదిద్ది ఆదాయ వనరులను పెంచుకునే ప్రయత్నాన్ని అటవీశాఖ చేస్తోంది. అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరకులోయ అటవీశాఖ టెరిటోరియల్ రేంజ్ అధికారి పి. శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పర్యాటకులకు కొత్త లోకంలోకి తీసుకువెళ్లేలా ఏర్పాట్లు చేశారు. పర్యాటక ప్రియుడైన శ్రీనివాస రావు అటవీశాఖ ఉన్నతాధికారుల సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు తీసుకొని ఏర్పాట్లలో ముందడుగు వేశారు. అటవీశాఖ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న పర్యాటక సందర్శనీయ ప్రాంతాలను ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ హెడ్ ఆఫ్ ది ఫారెస్ట్ ఫోర్స్ వై. మధుసూదన్ రెడ్డి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. పర్యాటక సీజన్లో అటవీశాఖ సందర్శనీయ ప్రాంతాలను అందుబాటులోకి తీసుకురావడం పట్ల సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిల అటవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు దాటినప్రతి

# ఒక్కరు ఓటరుగా నమోదు

### తహసిల్దార్ జి వి జనార్ధన్



గరుగుబిల్లి, నవంబరు 19, మేజర్‌న్యూస్: మండలంలో 18 సంవత్సరాలు దాటిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని మండల తహసిల్దార్ గేదెల వెంకట జనార్ధన్ అన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణకు సంబంధించి వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని బిఎల్వోలకు తెలిపారు. డిశంబరు 3,4,వ తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందన్నారు. మొత్తం ధరఖాస్తులను పరిష్క రించాలని తెలిపారు. ఓటరు జాబితాలో చనిపోయిన, శాశ్వతంగా వలసం ెళ్ళిన వారి పేర్లను వెంటనే తొలగించాలని, ఆవిధంగా చేయకపోతే సంబంధిత బిఎల్ ఓ,సూపర్ వైజర్ బాద్యత వహించవలసి ఉంటుందని తహసిల్దార్ జివి జనార్ధన్ వెల్లడించారు.

# గ్రంథాలయంలో దిశ చట్టంపై అవగాహన



గొలుగొండ, నవంబర్ 19, మేజర్‌న్యూస్: గొలుగొండ శాఖా గ్రంథాలయం లో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో ఆదివారం దిశ చట్టంపై అవగా హన కల్పించారు. మహిళా కానిస్టేబుల్ వరలక్ష్మీ మాట్లాడుతూ మహిళలు, బాలిక లకు దిశ చట్టం అండగా నిలుస్తుందన్నారు. అనంతరం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

# భక్తిశ్రద్ధలతో ముసలి తల్లి అమ్మవారి పండగ



మునగపాక, నవంబర్ 19, మేజర్‌న్యూస్: మండలంలోని అరభూపాలం గ్రా మంలో ముసిలి తల్లి అమ్మవారి పండగ ఆదివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఉదయం మాలధారణ చేసిన భక్తులతో పేడతుల్లు ఆడారు. మధ్యా హ్నం అమ్మవారికి భక్తులు తెచ్చిన నైవేద్యాలను బండిపై సహకరించి ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మహిళలతో కోలాటం, తోడపెద్దు సేవలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ బొడ్డేడ బుజ్జి, ముసలి తల్లి ఆలయ కమిటీ చైర్మన్ కోయిలాడ గంగాధర్, కార్యదర్శి సరగడం లక్ష్మణరావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో మహిళా దినోత్సవం



మునగపాక, నవంబర్ 19, మేజర్‌న్యూస్: మునగపాక ప్రభుత్వ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలను జరిపారు. దేశంలోనే పరిపాలనలో తనదైన ప్రత్యేక పాత్ర పోషించి ప్రధానమంత్రి పదవికి అవన్నీ తెచ్చిన స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలు ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఎల్వి రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శివకోటి దుర్గాప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు పెంటకోట తులసిరావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.